# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 18-02-2024 | సంపుటి: 16 | సంచిక: 333 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కాంగ్రెస్‌కి గుడ్‌బై చెప్పనున్న మరో ఇద్దరు కీలకనేతలు !



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17: సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ సీనియర్ నేతలు వరుసగా పార్టీని వీడుతుండటం ఆ పార్టీకి తలనొప్పిగా మారింది. తాజాగా మరో ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ కి గుడ్‌బై చెప్పేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మధ్యప్రదేశ్ మాజీ సీఎం మిగతా 2లో..

## డొనాల్డ్ ట్రంప్‌కు షాకిచ్చిన న్యూయార్క్ కోర్టు

పలు బ్యాంకులను మోసాలపై రూ.3వేల కోట్ల జరిమాన



న్యూయార్క్,ఫిబ్రవరి17: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలు కేసుల్లో నేరాభియోగాలు ఎదుర్కొంటున్న ఆయనకు తాజాగా న్యూయార్క్ కోర్టు మరో మిగతా 2లో..






## రైతుల సమస్యలపై దిగివచ్చిన కేంద్రం

**ఎంఎస్‌పీపై ప్యానెల్ ఏర్పాటుకు నిర్ణయం**

**రైతుల నిరసన నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17: పంటలకు మద్దతుధర(ఎంఎస్‌పీ)తో సహా 12 హామీలను అమలు చేయాలని, కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు రైతులు ఆందోళన చేపట్టారు. 'ఢిల్లీ ఛలో'పేరుతో మార్చ్ నిర్వహించారు. అయితే, వీరిని హర్యానా-ఢిల్లీ సరిహద్దుల్లోనే పోలీసులు, కేంద్ర బలగాలు అడ్డుకున్నాయి. మరోవైపు రైతులతో కేంద్ర మంత్రులు పలుమార్లు చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. చర్చల కోసం రైతు సంఘాల ప్రతినిదుల పేర్లను కూడా కమిటీ కొరే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. రైతుల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ రంగంలో పని చేస్తున్న ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో సహా వాటాదారులతో చర్చలు అవసరమని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ప్రస్తుతం పంజాబ్-హర్యానా సరిహద్దులోని మిగతా 2లో..

## పలు రాష్ట్రాల్లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ గ్రీన్ సిగ్నల్

**ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి**

లోక్‌సభ ఎన్నికలకు కూడా సర్వం సిద్ధం

అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్న ఎన్నికల ప్రధాన అధికారి

ఒడిశా ఎన్నికల్లో 50% పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17: త్వరలో దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. పార్లమెంట్ అలాగే ఆయా రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా చేయాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు రాజీవ్ కుమార్ మిగతా 2లో..

## కాగ్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు!

**ప్రాజెక్టు నిర్మాణంలో ఇన్స్‌ఫెక్షన్ కరువు**

**నిర్మాణంలో తర్వాత పరిశీలించకుండానే ప్రారంభం**

అన్నారం బ్యారేజీలోనూ లీకులు మొదలయ్యాయి

అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

పలు ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ

కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జి అవసరం

సిట్టింగ్ జడ్జిని ఇవ్వాలని హైకోర్టును కోరినం

కేంద్రం సీబీఐ విచారణ కోరితే మేమే వద్దన్నాం

కేంద్రం విచారణ చేస్తే బీఆరెస్, బీజేపీ ఒకటవువతారు

అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఫిబ్రవరి17: తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం, అన్నారం, మేడిగడ్డ సహా ఇతర ప్రాజెక్టులపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులు, రాష్ట్ర ప్రజలకు వివరించారు. అన్నారం బ్యారేజీలో శుక్రవారం నుంచి లీకులు మొదలయ్యాయని ఆరోపించారు మంత్రి ఉత్తమ్. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత కనీసం ఇన్స్‌ఫెక్షన్ కూడా లేకుండా ప్రారంభించారని మండిపడ్డారు. అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో అస్సలు నీరు నింపొద్దని %చీణూూ% రిపోర్టు ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. కాళేశ్వరం , దాని అనుసంధానంగా నిర్మించిన ప్రాజెక్టులో డిజైన్, నిర్మాణంలో లోపం ఉన్నట్లు విజిలెన్స్ రిపోర్టు బయటపెట్టిందన్నారు మంత్రి ఉత్తమ్. కాగ్ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసినా.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేకపోయారన్నారు మంత్రి ఉత్తమ్. శ్రీశైలం జలాశయాలు ఏపీకి తరలించేలా అప్పటి సీఎం కేసీఆర్ సహకరించారని ఆరోపించారు. ఆర్డీఎస్‌పై గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అక్కడి రైతులకు మిగతా స్టేట్ రౌండప్ లో

## అంతరిక్ష రంగంలో ఇస్రో మరోచరిత్ర

**ఇన్సాట్-3 డీఎస్ ఉపగ్రహం ప్రయోగం సక్సెస్**



శ్రీహరికోట,ఫిబ్రవరి17: భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. శనివారం వాతావరణ ఉపగ్రహమైన ఇన్ శాట్-3డీఎస్ ను మోసుకెళ్లే జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 ఉపగ్రహ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం సాయంత్ర ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. గతంలో ప్రయోగించిన ఇన్ శాట్-3డీ, ఇన్ శాట్-3డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఈ ఇన్ శాట్-3డీఎస్ ని పంపుతున్నట్లు ఇస్రో వెల్లడించింది. శనివారం మరో సరికొత్త ప్రయోగానికి ఇస్రో శ్రీకారం చుట్టింది. ఇప్పటికే చంద్రయాన్ సిరీస్ లో ప్రయోగం చేసి.. చివరకు విజయం సాధించిన సంగతి తెలిసిందే. అలాగే సూర్యుడిపై కూడా ప్రయోగం చేసింది. అలానే తరచూ వివిధ పరిశోధనల నిమిత్తం మిగతా 2లో..

## విశ్వాస పరీక్షలో గెలిచిన కేజ్రీవాల్

**2029 నాటికి 'బీజేపీ విముక్త భారత్' సవాలు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17: ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస పరీక్షలో గెలుపొందారు. ప్రభుత్వంపై అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని ఆయన స్వయంగా ప్రవేశపెట్టగా.. నేడు దానికి సంభందించి అసెంబ్లీలో చర్చ జరిగింది. ఓటింగ్ సందర్భంగా 64 మంది ఆప్ ఎమ్మెల్యేలలో 54 మంది సభకు హాజరయ్యారు. అనంతరం జరిగిన ఓటింగ్‌లో మెజరటీ ఓటుతో కేజ్రీవాల్ మిగతా 2లో..

## శ్వేతపత్రం సత్యదూరం

శ్వేతపత్రమంతా తప్పుల తడక

మంత్రి ఉత్తమ్ చెప్పినవన్నీ అబద్ధాలే

కేఆర్ఎంబీ గెజిట్ ను వ్యతిరేకించాం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి17: శ్వేతపత్రమంతా తప్పుల తడకగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కాళేశ్వరం, రాష్ట్రంలో ఇతర ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా.. దానిపై మిగతా 2లో..

## మేము ఎవరికి వ్యతిరేకం కాదు

**మేనిఫెస్టో ప్రకారమే కులగణనపై తీర్మానం!**

**అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నాం**

**సకల జనుల సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు?**

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్,ఫిబ్రవరి17: మేము మాట ఇచ్చాము ఆ మాట ప్రకారం నిర్ణయం తీసుకున్నాం అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కులగణననీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు అందరికీ ధన్యవాదాలు.. మేము ఎవరికి వ్యతిరేకం కాదు.. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన చెప్పారు.



బడుగు బలహీన వర్గాలు సామాజిక, రాజకీయ, ఉద్యోగాల్లో ఎదగాలని మా ప్రభుత్వ ఆకాంక్ష.. మాజీ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ నిన్న బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో అనేక సార్లు సభను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించారు.. ఆ మాజీ మంత్రి తీర్మానంపై అనుమానం వ్యక్తం చేయడం శోచనీయం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆ మాజీ మంత్రికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 10 మిగతా స్టేట్ రౌండప్ లో

## తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం

**రవాణా శాఖలో భారీగా బదిలీలు**

హైదరాబాద్,ఫిబ్రవరి17: తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. అయితే.. తాజాగా తెలంగాణ రవాణా శాఖలో ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధమైంది. మొదటిసారి శాఖలోని ప్రతీ అధికారి బదిలీ అయ్యేలా రవాణాశాఖ ప్రత్యేక జీవో విడుదల చేసింది. అన్ని స్థాయుల్లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మిగతా 2లో..

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న కేటీఆర్

ఆటో డ్రైవర్‌లకు ప్రమాద బీమా పత్రాలు అందజేత

కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, హరీశ్‌రావు



హైదరాబాద్,ఫిబ్రవరి17: తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెయ్యి మంది ఆటో డ్రైవర్‌లకు రూ. లక్ష చొప్పున ప్రమాద బీమా పత్రాలను కేటీఆర్ అందజేశారు. వికలాంగులకు వీల్ చైర్‌లను పంపిణీ చేశారు. 70 కిలోల కేక్ కటింగ్ చేశారు. కేసీఆర్ జన్మదిన వేడుకలకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా మిగతా స్టేట్ రౌండప్ లో

## భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీచేపట్టిన భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. హుటాహుటిన ఆయన తన సొంత నియోజకవర్గం కేరళలోని వయనాడ్‌కు బయల్దేరి వెళ్లారు. దీంతో ఆదివారం 3 గంటల వరకు యాత్ర వాయిదా పడింది.




## మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు

**దక్షిణ మధ్య రైల్వే ప్రకటన**

**జాతరకు అందుబాటులో హెలికాప్టర్ సేవలు**

**మేడారంలో తాత్కాలిక బస్‌స్టేషన్**

**ప్రారంభించిన మంత్రి సీతక్క**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17: మేడారం వెళ్లే భక్తులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. భక్తుల కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈనెల 21న మహాజతర జరుగనున్న నేపథ్యంలో ప్రత్యేక జన సాధారణ రైళ్లు నడపనున్నట్లు సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే మిగతా స్టేట్ రౌండప్ లో

# సంపాదకీయం

## కరిగిపోతున్న యువతరం విదేశీ కలలు!

మెరికా, కెనడా, బ్రిటన్ వంటి దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు, నూతన విధానాలు భారతీయ విద్యార్థులకు ప్రతికూలంగా మారుతున్నాయి. బోధనా రుసుములతోపాటు ఇతర ఫీజులు ఇబ్బడిముబ్బడిగా పెరటంతో పాటు ..భారతీయుల పట్ల పెరుగుతున్న వివక్ష కూడా ఇందుకు కారణాలే. ముఖ్యంగా అమెరిక, కెనడాల్లో భారతీయులపై దాడులు పెరిగాయి. ఇటీవల నెలరోజుల వ్యవధిలోనే అమెరికాలో ఏడుగురు భారతీయులు దుర్మరణం పాలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇక, 2018 నుంచి 403 భారతీయ విద్యార్థులు విదేశాల్లో చనిపోగా.. 91 మరణాలు కెనడాలోనే సంభవించాయి. అయినప్పటికీ 2024లో 18లక్షల మంది భారతీయ విద్యార్థులు చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్తారని అంచనా. వీరిలో అత్యధికుల గమ్యస్థానాలు కెనడా, అమెరికాలే. ఇటీవల అమెరికా టెక్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు అడుగంటిపోయాయి. జీత భత్యాలు మునుపటి మాదిరిగా లేవు. డాలర్ కలలతో అమెరికాకు రావద్దని అక్కడి మన భారతీయులు సలహా ఇస్తున్నారు. అయినా సరే, అమెరికాకు వెళ్లటం ఆగడంలేదు. 2022-23లో 2,68,932 మంది భారతీయులు చదువుల కోసం అమెరికా వెళ్ళారని ఓపెన్ డోర్స్-2023 నివేదిక వెల్లడించింది. ఈ సంఖ్య అంతకుముందు సంవత్సరంకన్నా 36శాతం ఎక్కువ. అమెరికాలో సుమారు 10లక్షల మంది విదేశీ విద్యార్థులు ఉంటే, వారిలో 25శాతం భారతీయులే. 2022 చివరి నాటికి కెనడాలోని మొత్తం విదేశీ విద్యార్థుల్లో 40శాతం ఇండియన్లు ఉండగా, వారిలో 45శాతం పంజాబీ విద్యార్థులే. అయితే, 2023లో కెనడాకు వెళ్ళే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. 2024లో ఈ తగ్గుదల 41శాతం వరకు ఉండవచ్చని అంచనా. ఆర్థిక, రాజకీయ కారణాలే ఇందుకు ప్రధానంగా దారితీస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. ఖలిస్థానీ తీవ్రవాది నిజ్జర్ హత్యతో ఇండియా-కెనడా సంబంధాలు ఒత్తిడికి గురయ్యాయి. భారత్ డిమాండ్‌తో చాలామంది కెనడా దౌత్య సిబ్బంది స్వదేశానికి తిరిగి వెళ్ళిపోయారు. దాంతో కెనడాకు వెళ్ళగోరే విద్యార్థులు, ఇతరుల వీసాలను పరిశీలించి పరిష్కరించే సిబ్బంది తగ్గిపోయారు. మరోవైపు ద్రవ్యోల్బణం వల్ల కెనడాలో బోధనా రుసుములు, ప్రయాణ ఖర్చులు బాగా పెరిగాయి. ఇళ్ల అద్దెలు, నిత్యావసర సరకులు, వైద్యసేవలు ఖరీదైపోయాయి. ఉద్యోగాల కొరతా పీడిస్తోంది. కెనడాలో దాదాపు 3,48,000 ఇళ్ల కొరత ఉందని అక్కడి ప్రభుత్వమే వెల్లడించింది. కెనడాలో చదవాలనుకొనే విద్యార్థులు జీవన వ్యయం కోసం బ్యాంకు ఖాతాలో జమచేయాల్సిన ధనాన్ని కెనడా సర్కారు ఆరు లక్షల రూపాయల నుంచి రూ.12లక్షలకు పెంచింది. ఇంత డబ్బు పోసినా అక్కడి కాలేజీలు, యూనివర్సిటీల్లో మౌలిక వసతులు సరిగ్గా లేవని విద్యార్థులు వాపోతున్నారు. అంతర్జాతీయ విద్యార్థుల ప్రవాహాన్ని సొమ్ము చేసుకోవడానికి కెనడాలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి.

కొన్నింటిని కేవలం భారతీయుల కోసమే ప్రారంభించారంటే అతిశయోక్తి కాదు! చాలా విద్యాసంస్థలకు సరైన భవనాలు, తరగతి గదులు లేవు. దాంతో కెనడా వచ్చిన విద్యార్థులకు ఆన్‌లైన్, సినీప్లెక్స్‌లలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈమాత్రం దానికి కెనడా వెళ్ళాలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. జీవన ఖర్చుల కోసం తమ పిల్లలు రోజూ గంటల తరబడి పాక్షిక ఉద్యోగాలు, దూరాభారాలకు ప్రయాణాలు చేయాల్సి వస్తోందని... దాంతో వారికి చదువుకోవడానికి తగిన సమయం ఉండటం లేదని మధనపడుతున్నారు. ఎంతో కష్టపడి చదివినా కెనడాలో సరైన ఉద్యోగాలు దొరకడంలేదని విద్యార్థులు బాధపడుతున్నారు. కెనడాలో శాశ్వత నివాస హోదా పొందినవారు సైతం ఆ దేశాన్ని వదిలి వెళ్ళిపోతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. 1982-2017 మధ్య కెనడాకు వలస వచ్చినవారిలో 17.5శాతం దేశాన్ని విడిచి వెళ్ళిపోయారని ప్రభుత్వ సంస్థ 'స్టాటిస్టిక్స్ కెనడా' వెల్లడించింది. ఇక అమెరికా తరువాత భారతీయులను అధికంగా ఆకర్షించే దేశం బ్రిటన్‌లో కూడా పరిస్థితి విదేశీ విద్యార్థులకు ఏమాత్రం అనుకూలంగా లేదు. దాంతో యూకేకు వెళ్లటానికి భారతీయులు ప్రస్తుతం ఆసక్తి కనబర్చటం లేదు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల అడ్మిషన్స్ సర్వీస్ (యూసీఏఎస్) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. బ్రిటన్‌కు ఉన్నత చదువుల కోసం వచ్చే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 0.7 శాతం పెరిగినా.. కేవలం ఇండియా, నైజీరియా నుంచి వెళ్లే విద్యార్థుల సంఖ్య మాత్రం తగ్గుముఖం పట్టిందని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. త ఏడాదితో పోలిస్తే భారత్ నుంచి వచ్చే దరఖాస్తుల్లో 4 శాతం తగ్గుముఖం కనిపించింది. నైజీరియా నుంచి వచ్చే దరఖాస్తుల్లో 46 శాతం తగ్గుదల నమోదైంది. పోస్ట్ స్టడీ వర్క్ వీసాపై ఆంక్షలు, విద్యార్థులు తమ వెంట కుటుంబసభ్యులను తీసుకురావడంపై ప్రభుత్వం నియంత్రణ విధించడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో భారతీయ విద్యార్థులు విదేశాలకు వెళ్లి స్థిరపడాలనే ఆలోచనలను పునః ఆలోచించుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది.

## పలు రాష్ట్రాల్లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ
# గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

చెప్పుకొచ్చారు.ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో 50% పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. 22,685 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 300 పోలింగ్ స్టేషన్లు వికలాంగుల కోసం ఏర్పాటు చేసినట్లు రాజీవ్ కుమార్ చెప్పుకొచ్చారు. వచ్చే నెలలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్‌లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి మే నెలలో రిజల్ట్స్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే దేశ వ్యాప్తంగా ఆయా పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఓ వైపు ఎన్డీఏ.. ఇంకోవైపు ఇండియా కూటమి ఎన్నికల్లో గెలుపు కోసం ప్రణాళికలు రచిస్తున్నాయి. తాజాగా దేశ రాజధాని ఢిల్లీ వేదికగా కమలనాథులు సమావేశమయ్యారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలుపొందడం కోసం ఏం చేయాలన్నదానిపై మేథోమదనం చేస్తున్నారు. ఇప్పటికే మోడీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమికి 400 సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఇంకోవైపు విపక్ష పార్టీలు కూడా ఇండియా కూటమిగా ఏర్పడ్డారు. కానీ.. వారిలో ఐక్యత లోపించింది. ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్, ఆప్, సమాజ్‌వాదీ పార్టీలు కూటమిలో ఉన్న కూడా సొంతంగా బరిలోకి దిగుతున్నారు. దీంతో బీజేపీని ఎదుర్కొనేందుకు ఏర్పడ్డ కూటమి కాస్తా బలహీనపడింది. ఇండియా కూటమిలోని అనైక్యతను క్యాష్ చేసుకునేందుకు కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి ఎలా ముందుకు సాగుతుందో వేచి చూడాలి. ఇక కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర అంటూ దేశ వ్యాప్తంగా తిరుగుతున్నారు. ఈ యాత్ర కాంగ్రెస్‌కు ఎంత మైలేజ్ ఇస్తుందో వేచి చూడాలి.

## డొనాల్డ్ ట్రంప్‌కు షాకిచ్చిన
# న్యూయార్క్ కోర్టు

మొదటిపేజీ తరువాయి..

షాకిచ్చింది. పలు బ్యాంకులను మోసం చేసినందుకు 364 మిలియన్ డాలర్లు అంటే రూ.3వేల కోట్ల జరిమాన చెల్లించాలని ఆదేశించారు. డొనాల్డ్ ట్రంప్ తన ఆస్తులను ఎక్కువగా చూపించి బ్యాంకులు, బీమా కంపెనీలను మోసం చేశారనే ఆరోపణలున్నాయి. కొన్నేళ్ల పాటు ఇలా మోసపూరితంగా వ్యాపార రుణాలు, బీమా పొందారన్న అభియోగాలు ఉన్నట్లు ట్రంప్‌పై కేసు నమోదైంది.



న్యూయార్క్ అటార్నీ జనరల్, డెమోక్రాట్ నేత లెటిటియా జేమ్స్ ఈ దావా వేయగా దీనిపై ఇటీవల రెండున్నర నెలల పాటు న్యాయస్థానం విచారణ జరిపింది. ఇందులో ట్రంప్‌పై ఉన్న అభియోగాలు రుజువవ్వడంతో 365 మిలియన్ డాలర్ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఫిబ్రవరి 6న తీర్పునిచ్చారు. అంతేగాక, మూడేళ్ల పాటు న్యూయార్క్‌కు చెందిన ఏ సంస్థలోనూ ట్రంప్ ఆఫీసర్‌గా లేదా డైరెక్టర్‌గా ఉ ఒడకూడదంటూ నిషేధం విధించారు. ఇది సివిల్ కేసు కావడంతో జైలు శిక్ష వేయట్లేదని పేర్కొంది. ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్తామని ట్రంప్ తరఫు న్యాయవాదులు వెల్లడించారు.రెండోసారి వైట్‌హౌస్‌కు వెళ్లేందుకు అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ట్రంప్‌కు గత కొంతకాలంగా న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే పలు కేసుల్లో తనపై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించి పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ (80)కు 83.3 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.692.4 కోట్లు అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించారు. 2022లో పన్ను చెల్లింపులకు సంబంధించిన మోసం కేసులో ట్రంప్‌కు 1.6 మిలియన్ డాలర్ల జరిమాన పడింది.

## విశ్వాస పరీక్షలో గెలిచిన
# కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి..

సభా విశ్వాసం పొందారు. దీనికి ముందు చర్చలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. సభలో తమ పార్టీకి మెజారిటీ ఉందన్నారు. తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, ప్రభుత్వాన్ని కూల్చాలని బీజేపీ ప్రయత్నిస్తుండటంతో విశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు. బీజేపీ ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో గెలిచినా 2029 ఎన్నికల్లో బీజేపీని నుంచి దేశానికి తమ పార్టీ విముక్తి కల్పిస్తుందని సవాలు చేశారు. ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ ఫిరాయింపులకు పాల్పడలేదని, ఇద్దరు ఎమ్మెల్యేలు జైలులో ఉ న్నారని, కొందరికి ఆరోగ్యం బాగోలేదని, మరికొందరు ఢిల్లీలో లేరని చెప్పారు. అరెస్టుల ద్వారా ఆప్‌కు చరమగీతం పాడాలని బీజేపీ ఆలోచనగా ఉందని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్టయితే పార్టీ కుప్పకూలుతుందని వారి అంచనాగా ఉందని, కేజ్రీవాల్‌ను అరెస్టు చేయవచ్చునేమో కానీ కేజ్రీవాల్ ఐడియాలజీని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. ఎవరైనా బీజేపీ ఒత్తిడికి లోనై ఆ పార్టీలో చేరితే వారు అవినీతిపరులే అని, ఆ ఒత్తిడి ఎదుర్కొన్న వారే నిజాయతీపరులని కేజ్రీవాల్ అన్నారు. గుజరాత్‌లో 30 ఏళ్లుగా బీజేపీ అధికారంలో ఉంది. మధ్యప్రదేశ్‌లో 15 ఏళ్లు, యూపీలో 10 ఏళ్లుగా కమలం పార్టీ ప్రభుత్వం నడుస్తోందని, ముందు ఈ రాష్ట్రాల్లో 24 గంటల విద్యుత్ అందించాలని సవాలు చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం ఇవన్నీ చేసిందని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ మేం రాముడి భక్తులమని చెప్తోందే కానీ ఢిల్లీ ఆసుపత్రుల్లో పేదలకు మందులు నిలిపివేశారని మండి పడ్డారు. 'అయినా మీ శత్రుత్వం నాతో. ఢిల్లీ ప్రజల్ని ఎందుకు లాగుతారు? నా హృదయం ద్రవించిపోతోంది' అంటూ కేజ్రీవాల్ ఉద్వేగంగా మాట్లాడారు. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఆరోసారి ఈడీ సమన్లు జారీ చేసిన నేపథ్యంలో ఆయన ఈ తీర్మానం ప్రవేశపెట్టడం గమనార్హం. ఈడీ చేసిన ఫిర్యాదుపై ఇటీవల న్యాయస్థానం సమన్లు జారీ చేసింది. అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున నేటి విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని తెలిపారు. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి విచారణకు మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది.

## భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ యాత్ర ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో కొనసాగుతోంది. శుక్రవారమే భారత్ జోడో యాత్ర యూపీలోకి ప్రవేశించింది. ఈనెల 21 వరకు ఉత్తరప్రదేశ్‌లో యాత్ర కొనసాగనుంది. అయితే శనివారం వారణాసిలో యాత్ర కొనసాగుతుండగా.. వయనాడ్ నుంచి వచ్చిన సమాచారం మేరకు యాత్రను తాత్కాలికంగా వాయిదా వేశారు. వయనాడ్‌లో ఏనుగు దాడిలో మృతి చెందిన కుటుంబాన్ని రాహుల్ పరామర్శించనున్నారు. ఇందుకోసం రాహుల్ వారణాసి నుంచి వయనాడ్‌కు బయల్దేరి వెళ్ళారు. అటవీ శాఖకు చెందిన ఎకో-టూరిజం గైడ్ ఇటీవల ఏనుగు దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడు కోజికోడ్ మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. దీంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు రాహుల్ వయనాడ్ వెళ్ళారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' ట్విట్టర్‌లో తెలియజేశారు. రాహుల్ గాంధీ అత్యవసరంగా వయనాడ్‌లో వెళ్తున్నారని.. భారత్ జోడో న్యాయ్ యాత్ర ఫిబ్రవరి 18న మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి ప్రారంభమవుతుందని వెల్లడించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర అన్ని రాష్ట్రాల్లో ఉత్సాహంగా సాగుతోంది. కార్యకర్తలను, ప్రజలను కలుసుకుని ఉత్తేజాన్ని నింపుతున్నారు. వచ్చే నెలలో ఈ యాత్ర ముగియనుంది.

## తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం

మొదటిపేజీ తరువాయి..

స్థానచలనం జరిగింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 150 మంది మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, 23 మంది రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లు, ఏడుగురు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు బదిలీ అయ్యారు. ఇదిలా ఉంటే.. నిన్న రాష్ట్రంలో డీఎస్పీల బదిలీలు కొనసాగాయి. తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పని చేస్తోన్న 95 మంది డీఎస్పీలను బుధవారం బదిలీ చేయగా.. తాజాగా గురువారం మరో 26 మంది డీఎస్పీలను బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారం హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులను బదిలీ చేశారు. మూడేళ్లుగా ఒకేచోట పని చేస్తోన్న, సొంత జిల్లాల్లో పని చేస్తోన్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ గత డిసెంబర్‌లో ఆదేశించింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం.

## అంతరిక్ష రంగంలో ఇస్రో
# మరో చరిత్ర



మొదటిపేజీ తరువాయి..

ఇస్రో ఉపగ్రహాల ప్రయోగిస్తుంది. అలానే విదేశాలకు చెందిన ఉపగ్రహాలను కూడా మన ఇస్రో సంస్థ విజయవంతంగా ప్రయోగించింది. ఇప్పటికే విపత్తులు, వాతావరణంలో జరిగే మార్పులు, సముద్రంపై పరిశోధనలు చేసేందుకు ఇన్ శాట్ సిరీస్ లో ఉ పగ్రహాలను పంపింది.

తాజాగా ఇన్ శాట్-3డీఎస్ అనే మరో ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది.

జీఎస్ఎల్వీ-ఎఫ్14 వాహన నౌక ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. వాతావరణం మెరుగుపర్చడానికి, భూమి, సముద్రం ఉపరితలాలను పర్యవేక్షించడానికి రూపొందించారు.ఇన్ శాట్-3డీఎస్ సుమారు 2,275 కిలోల బరువు ఉంటుంది. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లు ఉన్నాయి. ఈ పేలోడ్లు వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికలు, భూమి, సముద్ర ఉపరితలాలపై పరిశోధన చేసి..సమాచారాన్ని పంపించనుంది. ప్రస్తుతం కక్ష్యలోని ఇన్ శాట్-3డీ, ఇన్ శాట్-3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఇది పనిచేయనుంది. శనివారం సాయంత్రం 5.30 గంటలకు ఈ ఉపగ్రహ ప్రయోగాన్ని ఇస్రో చేపట్టింది. ఈ ప్రయోగం మొదలైన 20 నిమిషాల తరువాత జియో సింక్రనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్ లో శాటి లైట్ ను ప్రవేశ పెడతారు. అనంతరం దశల వారీగా రెండు రోజుల పాటు కక్ష్యను మారుస్తారు. కాగా ఇస్రో చేపట్టిన ఇన్సాట్-3 డీఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగం విజయవంతం అయిన సందర్భంగ కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోది ప్రోత్సాహంతోనే ఇస్రో వరుస విజయాలు సాధిస్తోంది అన్నారు. భారత శాస్త్రవేత్తలు ప్రతిభ, సామర్థ్యం పనిచేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం వారికి అనుకూలంగ లేకపోవడంతో పురోగతి సాధించలేకపోయింది అన్నారు. ప్రైవేట్ మార్గాలతో పెరుగుతున్న పెట్టుబడులే కాక అమెరిక, రష్యా వంటి దేశాలకు ఉపగ్రహాలను అందించడంతో ఆదాయం పెరుగుతుందన్నారు. 2019లో కేవలం ఒక స్పేస్ స్టార్టప్ నుంచి ఇప్పుడు 190 కంపెనీలకు పెరిగాయని పేర్కొన్నారు. దాదాపు రూ. 1000 కోట్ల ప్రైవేటు పెట్టుబడులను ఇస్రో పొందుతుందని తెలిపారు. ఇతర దేశాల శాటిలైట్లను ప్రయోగించి రూ. 4,000 కోట్లకు పైగా ఇస్రో సంపాదించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. 2025లో అంతరిక్షంలోకి పంపేందుకు రోబోలు సిద్ధంగా ఉన్నాట్లు తెలిపారు. 2047లో ప్రతిష్టాత్మకమైన 'డీప్ సీ మిషన్'ను హిమాలయ, సముద్రయాన్ వంటి మిషన్ల ద్వారా హిందూ మహాసముద్రం నుంచి ఖనిజాలను వెలికితీసే ప్రణాళికల చేపట్లే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

# రైతుల సమస్యలపై దిగివచ్చిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి..

శంభు మరియు ఖనౌరీ పాయింట్ల వద్ద రైతులు నిరసన తెలుపుతున్నారు. అక్కడే క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు. కీలక డిమాండ్ అయిన ఎంఎస్‌పికి చట్టపరమైన హామీ ఇవ్వడంపై కేంద్రం ఆర్డినెన్స్ తీసుకురావాలని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ శనివారం డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద్ రాయ్ రైతు నేతలతో మూడుసార్లు చర్చించారు. ఆదివారం నాలుగో విడత చర్చించనున్నారు.

## కాంగ్రెస్‌కి గుడ్‌బై చెప్పనున్న
# మరో ఇద్దరు కీలకనేతలు !

మొదటిపేజీ తరువాయి..




కమల్‌నాథ్ కుమారుడు, ఎంపీ నకుల్ నాథ్ తన అన్ని సోషల్ మీడియా ఖాతాల బయోల్లో 'కాంగ్రెస్' అనే పదాన్ని తొలగించడం వైరల్ అవుతుంది. అటు కమల్‌నాథ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. నకుల్ తన తండ్రితో కలిసి త్వరలోనే బీజేపీల చేరనున్నట్లు గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన బయో నుంచి 'కాంగ్రెస్'ను తీసివేయడం.. పార్టీ మార్పు ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. కాంగ్రెస్ నేతలకు తమ పార్టీ తలుపులు తెరిచే ఉన్నాయంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం చర్చకు దారితీస్తోంది. కమల్ నాథ్ బీజేపీలో చేరనున్నారనే ఊహాగానాలపై వీడీ శర్మ శుక్రవారం స్పందించారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ వేడుకకు వచ్చిన ఆహ్వానాన్ని కాంగ్రెస్ తిరస్కరించిందన్నారు. ఈ నిర్ణయంతో ఆ పార్టీలో కొందరు అసంతృప్తితో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రాణప్రతిష్ఠకు వెళ్లలేదని బాధపడ్డారన్నారు. అలాంటి వారికి తమ పార్టీలో తలుపులు తెరిచే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నకుల్ నాథ్ మధ్యప్రదేశ్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక ఎంపీ. వచ్చే ఎన్నికల్లోనూ తాను ఛింద్వాడా స్థానం నుంచి బరిలోకి దిగుతానని ప్రకటించారు. దీనిపై పార్టీ నుంచి అధికారిక స్పందన రాలేదు. నకుల్ పార్టీని వీడితే అది కాంగ్రెస్‌కు గట్టి దెబ్బే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కమల్‌నాథ్ కుటుంబానికి ఛింద్వాడా కంచుకోట లాంటిదన్నారు. ఇక్కడి నుంచి వరుసగా తొమ్మిదిసార్లు వీరి కుటుంబసభ్యులే నెగ్గారు. 2019లో జరిగిన ఎన్నికల్లో భాజపా రాష్ట్రంలోని 28 స్థానాలను కైవసం చేసుకోగా.. మిగిలిన ఛింద్వాడాలో మాత్రం నకుల్ విజయం సాధించారు.

# కోర్టుకు వర్చువల్‌గా హాజరైన కేజ్రీవాల్

మద్యం కేసులో ఈడీ ఫిర్యాదుపై విచారణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17: మద్యం కుంభకోణంకేసుకు సంబంధించిన వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు విచారణకు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఫిర్యాదుపై కోర్టు ఇటీవల సమన్లు జారీ చేసింది. అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున నేటి విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోర్టును కేజ్రీవాల్ కోరారు. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని తెలిపారు. ఇందుకు అంగీకరించిన కోర్టు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో ఈడీ ఇచ్చిన నోటీసులకు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సీఎంకు సమన్లు ఇచ్చింది. ఈ క్రమంలోనే ఆయన నేడు కోర్టు ఎదుట వర్చువల్‌గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.ఇటీవల కేజ్రీవాల్‌కు ఈడీ మరోసారి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 19న విచారణకు రావాలని నోటీసులిచ్చింది. అంతకుముందు ఐదుసార్లు విచారణకు పిలవగా.. అరవింద్ కేజ్రీవాల్ గైర్హాజరయ్యారు. కాగా.. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే సీబీఐ గతేడాది ఏప్రిల్‌లో కేజ్రీవాల్‌ను 9 గంటలు ప్రశ్నించారు. ఇప్పుడు ఈడీ నమోదు చేసిన కేసులోనూ సమన్లు అందాయి. ఇదే కేసుకు సంబంధించి ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ ప్రస్తుతం జైల్లో ఉ న్నారు. ఇదిలా ఉండగా.. కేజ్రీవాల్ ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానంపై నేడు అసెంబ్లీలో చర్చ జరగనుంది. అనంతరం దీనిపై ఓటింగ్ కూడా చేపట్టనున్నారు. తప్పుడు కేసులు బనాయించి ఇతర రాష్ట్రాల్లోని పార్టీలను విచ్ఛిన్నం చేయడం, ప్రభుత్వాలను పడగొట్టడం మనం చూస్తున్నామని ఆరోపించారు. మద్యం పాలసీ కేసు సాకుతో ఆప్ నేతల్ని అరెస్టు చేయాలని వారు భావిస్తున్నారని అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ వీడిపోలేదని ప్రజలకు చూపించేందుకు అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడుతునట్లు తెలిపారు.

# శ్వేతపత్రం సత్యదూరం



మొదటిపేజీ తరువాయి..

హరీష్ రావు మాట్లాడుతూ.. ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనని ఆరోపించారు. శ్వేత పత్రంలో అన్నీ తప్పులే ఉన్నాయన్నారు. రూ.775 కోట్ల వ్యయంతో మిడ్ మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్టులను తామే పూర్తి చేశామన్నారు. అలాగే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై కూడా తాము కేంద్రానికి ఫిర్యాదు చేశామని హరీష్ రావు సభలో సభ్యులకు తెలిపారు. కేఆర్ఎంబీ గెజిట్ నోటిఫికేషన్ ను గతంలోనే తాము వ్యతిరేకించామన్నారు. అన్నీ అసత్యాలే చెప్పి.. గత ప్రభుత్వంపై బురదచల్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇది వైట్ పేపర్ కాదు.. ఫాల్స్ పేపర్ అని హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా పెద్ద మేటర్ అని.. ఇరిగేషన్ పై పూర్తిగా చర్చించేందుకు కనీసం 2 గంటల సమయమైనా కావాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభను తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ అనుభవించిన కరువు బాధలను, నీళ్ల గోసలను, అంతులేని వివక్షను, అడ్డులేని దోపిడీని చూసి ఆగ్రహించి పాటరాయని కవి. గళమెత్తని గాయకుడు లేడు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ పలు పాటలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నీటి గోస గురించి కవులు రాసిన పాటలను హరీశ్‌రావు సభ ముందుంచారు. ప్రజా యుద్ధనౌక గద్దర్, అందెశ్రీ, కవి జయరాజు రాసిన పాటలను గుర్తు చేశారు హరీశ్‌రావు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia.
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ నోటీస్ నం. NED/E-16 to 18/2023-24 dt. 15.02.2024
PUB/0158

www.ireps.gov.in ద్వారా ఇ-టెండర్ల కోసం ఆఫర్లు ఆహ్వానించబడ్డాయి.

క్ర.సం.: 01 NED/E-16/2023-24 పని పేరు: నాందేడ్ డివిజన్- శివని శివపూర్ స్టేషన్‌లోని గూడ్స్ షెడ్ వద్ద లైటింగ్ ఏర్పాట్ల కోసం ప్రతిపాదన, ADEN/NED విభాగంలో (నాందేడ్, పూర్ణా & జల్నా) స్టేషన్‌లలో నీటి లభ్యతను మెరుగు పరచడం మరియు నీటి ఔట్‌సోర్సింగ్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి బోర్లు మరియు పైప్‌లైన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదన., సుమారు విలువ: (రూ.) 52,48,510/- బిడ్ సెక్యూరిటీ : (రూ.): 1,05,000/- ఆఫర్ చెల్లుబాటు: 60 రోజులు పూర్తి చేయు వ్యవధి: 9 నెలలు. నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద www.ireps.gov.in వద్ద అందుబాటులో ఉంది: ముగింపు తేదీ మరియు సమయం: 11.03.2024 11.00 గంటలు.

క్ర.సం.: 2 NED/E-17/2023-24 పని పేరు: DLB, BMF మరియు MGC స్టేషన్ల వద్ద ఆటోమేటిక్ కంప్యూటరైజ్డ్ యాక్సిల్ బాక్స్ ఉష్ణోగ్రత కొలత మరియు డేటా లాగింగ్ సిస్టమ్‌తో విద్యుత్ సరఫరా. సుమారు విలువ: (రూ.) 13,98,128/- బిడ్ సెక్యూరిటీ : (రూ.): 28,000/- ఆఫర్ చెల్లుబాటు: 60 రోజులు పూర్తి చేయు వ్యవధి: 3 నెలలు. నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద www.ireps.gov.in వద్ద అందుబాటులో ఉంది: ముగింపు తేదీ మరియు సమయం: 11.03.2024 11.00 గంటలు.

క్ర.సం.: 3 NED/E-18/2023-24 పని పేరు: SCR యొక్క NED డివిజన్‌లో లిఫ్టులు మరియు ఎస్కలేటర్లు, పంపుల ఆటోమేషన్ & వెబ్ ఆధారిత పర్యవేక్షణ (IoT) మరియు పంపుల నియంత్రణలు, ప్లాట్‌ఫారమ్‌లపై 30%-70% లైటింగ్, స్ట్రీట్ లైటింగ్ సర్క్యూట్‌లు,.సుమారు విలువ: (రూ.) 81,81,562/- బిడ్ సెక్యూరిటీ : (రూ.): 1,63,600/- ఆఫర్ చెల్లుబాటు: 60 రోజులు పూర్తి చేయు వ్యవధి: 6 నెలలు. నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ క్రింద www.ireps.gov.in వద్ద అందుబాటులో ఉంది: ముగింపు తేదీ మరియు సమయం: 11.03.2024 11.00 గంటలు.

టెండర్ డాక్యుమెంట్ కోసం, పైన పేర్కొన్న విధంగా అర్హత ప్రమాణాలు, ప్రత్యేక షరతులు మొదలైన వాటి వివరాలు మా వెబ్‌సైట్‌కి వెళ్లండి. ఆఫర్‌ను సమర్పించే ముందు ఆన్‌లైన్‌లో ఏదైనా సవరణ ప్రచురించబడిందో లేదో తనిఖీ చేయాలని సూచించబడింది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్) నాందేడ్
A0188

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్, నల్గొండ సర్కిల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్
Annexure to Letter No: T1/DEE-1/MB Intra/DMFT/eProc/2023-24, Dt:15.02.2024
e Procurement Tender No: 09/SE/MB Nlgd/2023-24, Dt:15.02.2024
క్ర.సం.1 టెండర్ నోటీస్ నం & తేది: e Procurement Notice No: 09/SE/MBNlgd/2023-24, Dt: 15.02.2024 కాల్ నం.1st Call పని పేరు: TSWREIS, కొండమల్లేపల్లి (బాలికలు) కు నీటి సరఫరా కనెక్షన్ అందించడం. అంచనా విలువ రూ. లక్షల్లో: 15.00 ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌లో టెండర్ డాక్యుమెంట్లు లభ్యత: 21-02-2024 నుండి 28-02-2024 మ॥ 3.00 గం॥ల వరకు. టెండర్లు స్వీకరించే తేదీలు: 21-02-2024 నుండి 28-02-2024 మ॥ 3.00 గం॥ల వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 28-02-2024 సా॥ 4.00 గం॥లు ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది:29-02-2024 ఉ॥ 11.30 గం॥లు సంబంధిత అధికారి: సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎంబి సర్కిల్ నల్గొండ కాంటాక్ట్ నం. AEE- 7995660757 DEE : 9100121934. బిడ్డర్లు తమ వివరాలను జిప్ ఫార్మాట్‌లో అందించాలి. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నుండి https://tender.telangana.gov.inలో పొందవచ్చు. బిడ్డర్లు ఏవైనా వివరాల కోసం సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను సంప్రదించవచ్చు.
DIPR R.O. No. : 2751-DP/CL/ADVT/1/2023-24, Date: 16-02-2024 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎంబి సర్కిల్ నల్గొండ

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
లేఖ సంఖ్య. 253/2024/S1 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ తేది: 17/02/2024
నిర్మల్ జిల్లా దిమ్మదుర్తి రేంజ్ పరిధిలోని దిమ్మదుర్తి (W)బీటు, దిమ్మదుర్తి సెక్షన్ యందు తుర్కమ్ చెరువు ఎకోటూరిజం సైట్ వద్ద (07) సివిల్ పనుల కొరకు నమోదిత కాంట్రాక్టర్లు/పని అనుభవము గల సంస్థల నుండి ఈ-టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ దాఖలు డౌన్‌లోడ్ ప్రారంభ తేది. 19/02/2024 మ. 05.00 నుండి తేది 25/02/2024 సా. 05. గం. వరకు. సాంకేతిక బిడ్ తెరచు తేది: 26/02/2024, సా॥ 5 గం॥ల వరకు. వాణిజ్య బిడ్ తెరచు తేది: 27/02/2024 సా॥ 05 గం॥లకు తదుపరి వివరములకై www.eprocurement.gov.in దర్శించగలరు. సంప్రదించాల్సిన నంబర్లు: 1) 8688330070 2) 7780328829.
DIPR R.O. No. : 2753-DP/CL/ADVT/1/2023-24, Date: 17-02-2024 సం/- అటవీ మండలాధికారి, నిర్మల్

### అలేఖ్య కేసును ప్రభుత్వం

# సుమోటోగా తీసుకోవాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం డిమాండ్.



నిర్మల్ ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి )

నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గం లో ఖానాపూర్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన అలేఖ్య హత్య గత వారం రోజుల కిందట జరిగింది. అంతకుడు శ్రీకాంత్‌ను ఉరితీయాలని అలేఖ్య కుటుంబం డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోలేదని కుటుంబీకులు తెలిపారు. శనివారం రోజు ఖానాపూర్ లో ప్రజా సంఘాలు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశాయి. ఈ సమా వేశంలోఅఖిలపక్ష నేతలు మాట్లాడు తూఅలేఖ్య కుటుంబానికి న్యాయం జ రిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు .ప్రభుత్వం వెంటనే శ్రీకాం త్‌ను ఉరితీసి అలేఖ్య కుటుం బాన్ని ఆదుకోవాలని అన్నారు. అలేఖ్య కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ జన సంఘం సభ్యులు అలేఖ్య ఇంటికి వెళ్లి ఆ కుటుం బాన్ని పరా మర్శించారు. అంబే ద్కర్ యువజన సంఘం తరఫున కుటుంబానికి అండగా నిలిచి న్యా యం జరిగే వరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ అంబే ద్కర్ యువ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకట స్వామి,నిర్మల్ జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్,నిర్మల్ జిల్లా ఉపా ధ్యక్షులు పురుషోత్తం, నిర్మల్ పట్టణ అధ్యక్షు లు నవీన్, పలు ప్రజాసంఘాల నాయకులు,అఖిలపక్ష నాయకులు, అలేఖ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పదవ తరగతి పోషకుల సమావేశం

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 17,(ప్రజాజ్యోతి)



ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమం దిర్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల పోష కుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విభాగ్ కార్యదర్శి కట్ట నాగచారి, కోశా ధికారి సుదర్శన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యా ర్థుల అనుపస్థితి , పరీక్ష ఫలితాలు, విద్యార్థుల స్థాయి, వెనుక బడిన విద్యార్థుల పై ఆచార్యులు వహించే శ్రద్ధ, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పోషకుల సహకారం మొదలగు విషయాలపై చర్చించి సలహాలు సూచనలు అందజేశా రు. ఈ సందర్భంగా పోషకుల యొక్క అభిప్రా యాలు సేకరించారు. ఈ సందర్భంగా కట్ట నాగచారి మాట్లాడు తూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల దృష్ట్యా చదువుపై ఆసక్తి కలిగే విధంగా పోషకులు ప్రోత్సహి ంచాలని తెలిపారు. వార్షిక పరీక్షలో విద్యార్థులు మం చి గ్రేడ్ సాధించే విధంగా పోషకులు, ఉపా ధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోషకులతో పాటు పాఠశాల కార్య దర్శి కంది మానాజీ, ప్రధానాచార్యులు సారథి రాజు, ఆచార్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుంది

### జాతీయ కౌన్సిల్ సమావేశంలో జేపీ నడ్డా సమావేశంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి




నిర్మల్ ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి )

ప్రపంచవ్యాప్తంగా మోడీ నాయకత్వంపై ప్రజల్లో నమ్మ కమే బీజేపీని గెలిపిస్తుంది. ఈ క్రమంలో దేశం కోసం సంకల్పించిన అన్ని పనులు ప్రధాని మోడీ పూర్తి చేశారని బీజేపీ జాతీయ అధ్యక్షు లు జేపీ నడ్డా అన్నారు. అలాగే తెలంగాణలో గతంలో కేవలం 7.1 శాతం ఓట్లు మాత్రమే వచ్చేవి.. తాజాగా అది 14 శాతా నికి చేరుకుందని చెప్పారు .ప్రస్తుతం 8 మంది ఎమ్మెల్యేలు మాకు ఉన్నారు. అన్ని కుదిరితే త్వరలో తెలంగాణ లోను ప్రభుత్వా న్ని ఏర్పాటు చేస్తా మనే నమ్మకం నాకు ఉందని జేపీ నడ్డా చెప్పుకొ చ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నేతలతో పాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# సేర్ప్ అమలు చేస్తున్న పథకాల లక్ష్యాన్ని నెరవేర్చండి



### డిఆర్డిఏ ఇన్సూరెన్స్ డిపిఎం శేషారావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి

నిర్మల్ జిల్లా గ్రామీణ ప్రాంతాలలోని పేదలు నిరుపేదల మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పేదరిక నిర్మల సంస్థ నిరుపేద మహిళలకు ప్రభుత్వం ద్వారా మంజురవుతున్న పథకాలను అందించడం కోసం సెర్ప్ సంస్థ అమలు చేస్తున్న లోకస్ లో సీసీలు సంఘాలను అప్డేషన్ చేస్తే సంఘ సభ్యులకు రావలసినటువంటి పథకాలను సక్రమంగా అందుతాయని అప్పుడే లక్ష్యం నెరవేరుస్తుందని మండల్ స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ పెన్షన్ ఇన్సూరెన్స్ డిపిఎం శేష రావు అన్నారు. శనివారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సిసి వారిగా బ్యాంకు లింకేజ్ టార్గెట్ అచీవ్మెంట్ బ్యాంక్ లింకేజీ మొండి బకాయిలు వసుల ఎగ్జిటింగ్ ఎంటర్ప్రైజ్ న్యూ ఎంటర్ప్రైజ్ గ్రౌండ్ ఫామ్ లో అమలవుతున్న సీట్ ఫండ్స్ పిఎం ఎఫ్ఎం ఈ బిఆర్ఎస్ సంఘాలు గ్రామ సంఘాల అకౌంటింగ్ పైన సిసి వారిగా రివ్యూ చేయడ చేశారు. ఈ సందర్భంగా ఈనెల 25 లోపు సెర్ప్ అమలు చేస్తున్న అన్ని పథకాలలో 100% లక్ష్యం నెరవేర్చడం కోసం ఏపీఎం సీసీలు వివోఏలు సమన్వయంతో పనిచేసి మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని అన్నారు. స్త్రీనిది ఆర్ఎం పూర్ణ చందర్ మాట్లాడుతూ స్త్రీనిదీ రుణాలు రికవరీలో ఆదిలాబాద్ జిల్లా చాలా వెనుకబడి ఉందని ఈ నెల చివరి వరకు ప్రతి మండలం నుంచి 100% స్త్రీనిది మొండి బకాయిలను వసుల కోసం సీసీలో విఓఏలు ప్రణాళికను తయారు చేసుకొని మొండి బకాయిల వసూలు చేయాలని సీసీలను కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం మాధవ్ సీసీలు సంజీవ్ గంగాధర్ లక్ష్మయ్య మౌనిక పోసాని సుభద్ర శకుంతల విజయలక్ష్మి ఆపరేటర్ అశోక్ జ్యోతి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సన్మానం



మందమర్రి , ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి) :

ఎస్ఓ టు డైరెక్టర్ పిపి జి. నాగేశ్వరరావు ఈనెల పదవీ విరమణ చేయనున్న సందర్భంగా శనివారం మందమర్రి ఏరియాలోని జిఎం కార్యాలయంలో జిఎం ఏ. మనోహర్, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. గతంలో జి. నాగేశ్వరరావు మందమర్రి ఏరియాకి చేసిన సేవలను అధికారులు కొనియాడారు. ఆయన గతంలో మందమర్రి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా, కాసిపేట గని మేనేజర్ గా, కాసిపేట గ్రూప్ ఏజెంట్ గా, ఆర్.ఎన్. కోల్ వాషరి ఇన్చార్జిగా చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఏజిఎం ఈఎం నాగరాజు, డీజీఎం ఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఆర్ వి ఎస్ కే ప్రసాద్ డీజిఎం ఎఫ్ఏ, ఏరియా సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎస్టేట్ అధికారి కుమారస్వామి, డివైపిఎం మైత్రేయ బందు, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్ పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ పథకం ఆన్లైన్ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమం



నేరడిగొండ ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి):

విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ పథకం కార్యక్రమాన్ని అమలు చేశారు,ఇది నైపుణ్యం కలిగిన కళాకారులు, చిన్న యజమానులకు చేతివృత్తుల వారికి,శిక్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యానికి సంబంధించిన విషయాలపై సలహాలతో పాటు నగదు మద్దతును అందిస్తుంది,శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీఓ లక్ష్మణ్ ఆధ్వర్యంలో 32 గ్రామ పంచాయతీల కార్యదర్శుల తో, (పీఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన పథకం) యొక్క ఆన్లైన్ పద్ధతులను, లబ్దిదారుల ఎంపికను గురించి అవగాహన కల్పించడం జరిగిందని, విజయవంతమైన ధ్రువీకరణ ఆమోద ప్రక్రియ తర్వాత, దరఖాస్తుదారులు పీఎం విశ్వకర్మ పథకం క్రింద విశ్వకర్మలుగా నమోదు చేయబడతారని ఎంపీఓ పేర్కొన్నారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



నేరడిగొండ ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి):

మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎంపీపీ రాథోడ్ సజన్ ఆధ్వర్యంలో, పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి కెసిఆర్ జన్మ దిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు, అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని పేర్కొన్నారు.

## నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సుమారు 120 మంది ఓరల్ డిప్యూటేషన్ రద్దు చేయాలి



నిర్మల్ ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి )

ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నామత్కర్ నవీన్ మాట్లాడుతు గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న, ఉపాధ్యాయులుపట్టణ ప్రాంతాలకు ఓరల్ డిప్యూటేషన్ పైనరావడం జరుగుతుంది. వీరికి రాజకీయ అండ దండాలు ఉన్నతాధికారులు సహకరించడం, విద్యారంగం పరంగా అవసరాలు రీత్యా ఆ మండలం పరిధిలోని ఓరల్ డిప్రెషన్ ఇవ్వాల్సిన విద్య ఉన్నత విద్య అధికారులు మండలం రెండు, మూడు మండలాలు దాటి ఓరల్ డిప్యూటేషన్ అవ సరం లేకపోయినా పట్టణ ప్రాంతాలకు ఇవ్వడం జరుగుతుంది. కావున ఏ మండలం ఉపాధ్యాయులను, ఆ మండలానికే సద్దుబాటు చేయాలని, డీఈఓ స్థాయి లోనే ఓరల్ డిప్యూటేషన్ ఎక్కువ జరుగుతున్నాయి ఎస్ ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో ఆందోళన కార్యక్ర మం చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సాయి, రాజేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ ఓ మహానీయుడు

## మాజీ మంత్రి జోగు రామన్న ఆదిలాబాద్‌లో ఘనంగా కెసి ఆర్ పుట్టినరోజు వేడుకలు

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)

నాయకుడే మహనీయుడు అనడానికి కేసీఆర్ నిదర్శనమ ని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏ ర్పాటుకు తన ప్రాణాలను సై తం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్ర జాతిపితగా పేరు ప్రఖ్యాతలు పొంది, నేడు తెలంగాణ బాపు కెసిఆర్ గా మన్నలను పొందుతూ స్వరాష్ట్ర ముఖ్య మంత్రిగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిగా సేవలం దించిన వ్యక్తి కేసీఆర్ అని కొని యాడారు. ఆయన పుట్టినరోజు వేడుకలు నేడు రాష్ట్రమంతా పండగల నిర్వహించడం జరుగుతుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ముఖ్యమం త్రిగా స్వ రాష్ట్రానికి విశేష సేవ లందించి నేడు 70వ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జోగు రామన్న బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సం దర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి లు పంచిపెట్టి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం కె ఆర్ కె కాలనీ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా జోగు రామన్న మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర అవతరణ లో ప్రా ణాలను సైతం ఫణంగా పెట్టి నేడు తెలంగాణ రాష్ట్ర బాపుగా పేరు ప్రఖ్యాతలు పొందుతున్నారని అన్నారు. ఉద్యమ నాయకుడే రాష్ట్ర శ్రేయస్సుకు విశే ష సేవలను అందించి బడుగు, బలహీన వర్గాలతో పాటు ఉన్నత విద్యకు బాటలు వేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. నేడు ఆయన నాయకత్వం లో పనిచేయడం పార్టీ కార్య కర్తగా తమకు ఎంతో గర్వకారణం అని అన్నారు. రానున్న రోజుల్లో సైతం ప్రతిపక్ష పార్టీగా పార్టీ కార్యకర్తలతో పాటు ముందుకు నడుస్తూ బడుగు, బల హీన వర్గాలకు సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. యావత్ రాష్ట్ర మంతా కెసిఆర్ పుట్టినరోజు వేడు కలు అంగ రంగ వైభవంగా జరుపు కోవడం జరుగుతుందన్నారు. ప్రజలను మోసం చేసే పార్టీలను ప్రతి పక్షంతో అండగా నిలబడి వారి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో రైతు సమన్వయ స మితి అధ్యక్షులు రోకం డ్లరమే ష్, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టుప్రహ్లాద్, జిల్లా ఉపాధ్యక్షు లు వీజ్జగిరి నారాయణ, యూనుస్ అక్బాని, సాజిదొద్దీన్, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, మహిళా అధ్యక్ష కార్యద ర్శులు స్వరూప, బోడం మమత, కస్తాల ప్రేమల, సుల్తానా,దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన బోథ్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి)



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకం గా కలిశారు. ఈయన తో పాటు బోథ్ ఎంపిపి తుల శ్రీనివాస్, బీంపూర్ జెడ్పిటిసి సభ్యుడు కుమ్రం సుధాకర్ లు ఉన్నారు. ఈ సం దర్భంగా వారు మంత్రి తో పాత పరిచయాలను నెమరు వేసుకు న్నారు. శాసన సభ్యుల సహకారంతో బోథ్ కు రూ 50 లక్షలు, కొత్తగా ఏర్పడిన సోనాల మం డలానికి రూ 50 లక్షలతో సెంట్రల్ లైట్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సాను కూలంగా స్పందించి సిఈ తో మాట్లాడి వెంటనే విధులు మం జూరుకు ఆదేశించారని ఎమ్మె ల్యే తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి బోత్, సోనాల ప్రజల తరపున ధన్యవాదములు తెలిపారు.

# విస్తరణధికారుల సంఘం నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



### ఎల్లపల్లి క్లస్టర్ రైతు వేదికలో తెలంగాణ వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన వెలమల్ల ప్రభాకర్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి

తెలంగాణ వ్యవసాయ విస్తరణాధికారుల డైరీ క్యాలెండర్లను టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెలమల ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం టీఎన్జీవో అధ్యక్షులు వెలమల ప్రభాకర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంఘం ఎల్లప్పుడూ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ప్రతి ఒక్కరూ టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలోఏ ఈ ఓ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండపెల్లి అశోక్ కుమార్ జనరల్ సెక్రెటరీ వాగ్మారే ప్రవీణ్ అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి తాటికొండ హర్షిత మరియు టి ఎన్ జి ఓ నాయకులు సుధాకర్ సమస్త నిర్మల్ జిల్లా. ఏ ఈ ఓ విస్తరణ అధికారులు పాల్గొన్నారు ..



## అమ్మవారిని దర్శించుకున్న నిర్మల్ జిల్లా డి పి ఓ శ్రీనివాస్

బాసర ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన నిర్మల్ జిల్లా డిపిఓ శ్రీనివాస్ అనంతరం ముధోల్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈయన వెంట బాసర మేజర్ గ్రామ పంచాయతీ ఈవో గోవిం దరాజు, ఇతర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు..

## తానూర్ 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 17,(ప్రజాజ్యోతి)

తానూర్ మండలంలోని నందిగాం గ్రామానికి చెందిన ఐశ్వర్య అనే మహిళ శనివారం పురిటి నొప్పులతో బాధపడింది. కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి ఫోన్ చేయడంతో స్పందించిన సిబ్బంది ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలోనే పురిటినొప్పులు ఎక్కువ కాగా అంబు లెన్స్‌లో ప్రసవం జరిగింది. మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు ఈ ఎంటి పండరీ, పైలట్ నస్రుల్ల ఖాన్ తెలిపారు. మెరుగై న చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.



## కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి17:**
నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ మాయంక్ మిత్తల్ తో కలిసి శనివారం నారాయణపేట జిల్లాలోని కొత్తపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శనివారం కార్యాలయంలో ఎన్ని రిజిస్ట్రేషన్ లు వచ్చాయి ? ఇసుక కోసం ఎన్ని అనుమతులు ఇచ్చారనే విషయాన్ని తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లేనిది ఇసుక ను తరలించకుండ తగిన జాగ్రతలు తీసుకోవాలని తహాసిల్దార్ ను ఆదేశించారు. ఆలాగే కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివరాలతో పాటు వారు ఏ ఏ విధులు నిర్వర్తిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

## నూతన డీపీఆర్ఓని కలిసిన చిన్న, మధ్య తరహా పత్రికల అధ్యక్షుడు



**గద్వాల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 17:**
జోగులాంబ గద్వాల జిల్లా పౌర సంబంధాల అధికారిగా నూతనంగా



బాధ్యతలు చేపట్టిన ఎండి,అరీఫుద్దీన్ ని చిన్న, మధ్య తరహా పత్రికల రాష్ట్ర అధ్యక్షుడు,జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు సి.రామన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలోని పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఉన్న డీపీఆర్ఓ ఆయనకు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వార్తా తరంగాలు జాతీయ దినపత్రిక 2024సంవత్సర క్యాలెండర్ ని డీపీఆర్ఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జర్నలిస్టులు వెంకటేశ్వర్లు గౌడ్, రాఘవ గౌడ్,సుగంధర్ నాథ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోలను సన్మానించిన ఎంపీటీసీలు, ఎంపీపీ



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):**
నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో సద్గుణ బదిలీ కావడం తో ఆమెకు వీడ్కోలు తెలుపుతూ శాలవా పూలమాలతో సన్మానించిన ఎంపీటీసీలు అదేవిధంగా నూతనంగా ఎంపీడీవోగా బాధితులు స్వీకరిచిన పి.గోవిందా రావును ఎంపీపీ, వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ లు బలరాం రెడ్డి,రామలింగప్ప,ఆశిరెడ్డి కార్యాలయ సిబ్బంది,పంచాయతీ సెక్రెటరీలు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు శాలువా కులమాలతో సన్మానించారు.

## మద్దూర్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి17:**
నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాయకులతో తన ప్రాణాలకు తెగించి, రాజకీయ పదవులను తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. మాజీ జడ్పిటిసి సలీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాధించిన వ్యక్తి కేసీఆర్ అలాగే రైతుల కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను తీసుకొచ్చిన నాయకుడు మన కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కోస్గి మార్కెట్ కమిటీ చెర్మాన్ వీరారెడ్డి,గోపాల్,ఆశప్ప,ఉషప్ప,బసప్ప, వెంకట్రాములుగౌడ్,నెల్లి రాములు,రవి నాయక్,దాసు, బసంత్ రెడ్డి,రాజు గౌడ్,భేమ్ రాజ్, పొన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందిపై దాడి..నల్ల బ్యాడ్జీలతో నిరసన

**దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):**
నిన్న రాత్రి వైద్య సిబ్బందిపై కొందరు భౌతిక దాడి చేసినందుకు నిరసనగా శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్యులు,సిబ్బంది నిరసన చేశారు. గత రెండు నెలల నుండి కొంతమంది మద్యం సేవించి మద్యం మత్తులో రాత్రి వేళలో ఆసుపత్రిలో పని చేస్తున్నటువంటి వైద్యుల మరియు వైద్య సిబ్బందిపై నానా దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడుతున్నారని, వైద్య సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వైద్యులు మరియు వైద్య సిబ్బంది దాడులకు తమపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నల్ల బ్యాడ్జీలు ధరించి మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి ముందు శాంతియుతంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రోజురోజుకు తమపై దాడులు పెరుగుతున్నాయని దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నటువంటి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని కాబట్టి పై అధికారులు దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకో వాలన్న ఉద్దేశంతో దాడులకు పాల్పడుతున్న తమ విధులను విశ్రమించకుండా శాంతి యు తంగా నిరసన చేపడుతున్నామని తెలిపారు. నిన్న రాత్రి వైద్యుల మరియు వైద్య సిబ్బందిపై జరిగిన దాడిపై వైద్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వైద్యులపై దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్పై వై.భాగ్య లక్ష్మిరెడ్డి తెలిపారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో మక్తల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాజన్న, డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ రాజేష్, డాక్టర్ శిల్ప, డాక్టర్ నవీన్ రెడ్డి,డాక్టర్ పార్వతి ,సిబ్బంది యాదగిరి,సుధాకర్,రాఘవేంద్ర గౌడ్, సత్యనారాయణ,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం శక్తి సంఘాలుగా ఎదిగి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**ఏ.యు.డి.మునిసిపల్ అథారిటీ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి17:**
నారాయణపేట జిల్లాలో స్వయం శక్తి సంఘాలుగా ఎదిగి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఎం.ఏ.యు.డి.మునిసిపల్ అథారిటీ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ అన్నారు. శనివారం కోసిగి మున్సిపల్ సమావేశ మందిరంలో మహిళా సంఘాల పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ మయాంకుమిట్టల్,కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ గ్రూప్ లో ఎంతమంది లోన్ తీసుకున్నారని అడిగారు. వడ్డీ లేని రుణాలు వచ్చాయా అని మహిళ సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు ప్రయాణం లో ఎంతమంది వినియోగించుకుంటున్నారని అడిగారు. రుణాలను రెగ్యులర్గా చెల్లించి తిరిగి పొందాలన్నారు. రెగ్యులర్ గా లోన్లు తీసుకుని ఉపాధి పొందాలన్నారు. ఆర్ పి మాట్లాడుతూ ఇంతకుముందు ఇతర రాష్ట్రాలకు వెళ్లి శిక్షణ ఇచ్చే వాళ్ళం అన్నారు. అట్టి అవకాశాన్ని మళ్ళీ కల్పించాలని కోరారు. అనంతరం పవర్ ప్రెసెంటేషన్ ద్వారా వివిధ కార్యక్రమల వివరాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అధికారులు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు మున్సిపల్ కమీషనర్ శశిధర్,ఈ.ఈ.పబ్లిక్ హెల్త్ టి. పి. ఓ.మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు

**శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..అన్నదాన కార్యక్రమం**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలను శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మాజీ



సీఎం కేసీఆర్ జీవితాంతం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్థానిక శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన అన్నదన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లు నరసింహ గౌడ్,రాజేష్ గౌడ్,మ్జాజీ సర్పంచ్ కురువ హనుమంతు,మున్సిపల్ కౌన్సిలర్ మొగిలిప్ప,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మైపాల్ రెడ్డి,మాగనూరు మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి,టౌన్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి,జయానంద్,అన్వర్ తదితరులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందిగా నిర్వహించాలి

**: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 17 :**
ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఈనెల 28 నుండి మార్చి 19 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావంణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులకు కోరారు. శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 3,990 మంది, రెండవ సంవత్సరం 4,575 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 8,567 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని , ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుండి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా ఆర్.టి.సి అధికారులు ప్రత్యేక బస్సులను 7:00 గం.లకు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష సమయంలో విద్యార్థులు మాల్ ప్రాక్టిస్ చేసినచో చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పట్టుబడే విద్యార్థులకు రానున్న పరీక్షలో అనర్హులవుతారని తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్ ను సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు , మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్.డి.ఓ చంద్రకళ ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఇన్చార్జ్ డి.ఈ.ఓ ఇందిర, ఆర్.టి.సి డి ఎం మంజుల, డిప్యూటి డి.ఎం.ఎచ్.ఓ సిద్దప్ప, పోలీసు శాఖ ,విద్యుత్ శాఖ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన ప్రియాంక



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 17 :**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తప్పేట్ల మొర్సుగ్రామానికి చెందిన వి. ప్రియాంక మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. మొదటిసారిగా వనపర్తి జిల్లా కోర్టుకు ప్రాసెస్ సర్వర్ ఉద్యోగానికి ఎంపికైంది , తర్వాత రికార్డు అసిస్టెంట్ ఉద్యోగం సాధించింది ,మూడో సారి ఇటీవల వెలువడిన గురుకుల ఫలితాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచరుగా ఎంపికైంది. ప్రస్తుతం ఆమె వనపర్తి జిల్లా కోర్టులో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. కష్టపడి చదివితే సాధించలేనిది అంటూ ఏది ఉండదు. ఓపికతో కష్టపడి చదివితే, దేనినైనా సాధించవచ్చు. నేను మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి నాకు ఎంతగానో కృషి చేసిన మా అమ్మ, నాన్నకు, నా భర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఆడపిల్లలను చదివిస్తే ఏమి లాభం అని అనుకునే ఈ రోజుల్లో మా నాన్న నామీద నమ్మకం ఉంచి ఎమ్ ఎస్సి, బీ ఈడి వరకు చదివిపించాడు. నా మ్యారేజ్ తరువాత కూడా నా భర్త, నాకు గురుకుల కోచింగ్ ఇప్పించి నాకు ఎంతగానో కృషి చేశాడు. నేను ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి కృషి చేసిన మా కుటుంబ సభ్యులకు, మా బంధువులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. ప్రియాంకకు శాలువాతో స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిగేర గ్రామ పెద్దలు ఎంపిటీసి రూపవతి, కిష్టప్ప, బల్గేర మాజీ సర్పంచ్ సామిల్, బాసు బొజ్జయ్య నాయుడు, దళిత బంధు రాజు , దోర్నాల వీరేష్ గట్టు భాస్కర్ ప్రియాంక భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలని మనసారా కోరుకుంటున్నామని వారు తెలిపారు.

## సామాజిక సేవే "సురభి వారధి ఫౌండేషన్" ధ్యేయం

**- ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు**



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి):**
సామాజిక సేవే సురభి వారధి ఫౌండేషన్ ఏకైక ధ్యేయమని ఆ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు స్పష్టం చేశారు. రథసప్తమి పురస్కరించుకొని సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం



రాత్రి 50 మంది వీధి బాలలకు భోజనం వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కామేశ్వరరావు మాట్లాడు తూ.. రథ సప్తమి చాలా మంచి రోజు అన్నారు. ఈ శుభప్రద రోజున మంచి సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించా మన్నారు. ఈ సేవా కార్యక్రమానికి దాతలు ఉష, సాయిరాం రేఖవల్లి సహకారం అందచేసినట్లు చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు ఆర్థిక చేయూత నివ్వా లని ఆయన కోరారు. సామాజిక సేవే లక్ష్యంగాసురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ గత కొన్నేళ్లు గా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ మానవతా ధృక్పధంతో ముందుకు వచ్చి తమ వంతు సేవ లందించాలని డాక్టర్ కామేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో సురభి వారధి ఫౌండేషన్ సభ్యు లు సునిత, జి.వెంకట్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం 'కేసీఆర్' జన్మదిన వేడుక



**మల్కాజిగిరి,ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి):**
బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకను శని వారం మల్కాజిగిరిలో ఆ పార్టీ నాయకులు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకు న్నారు. మల్కాజిగిరి చౌరస్తా లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి శాసన సభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పంచిపెట్టారు. హ్యాపీ బర్త్ డే కేసీఆర్ సార్ అంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌతం నగర్ కార్పొరేటర్ మేకల



సునిత రాము యాదవ్, మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు బద్దం పరుశు రాంరెడ్డి,రావులఅంజయ్య, జికె హన్మంత రావు, ఉపేందర్, సయ్యద్ ఖలీల్,మండలి చిన్నా యాదవ్, మోనార్ భాగ్యా నంద్ రావ్, రెడ్డి ఆదినారా యణ ముదిరాజ్,ఎండీ ఉస్మాన్, ఇబ్రహీం, జోగు శ్రీనివాస్,తులసీ సురేష్, సాబేర్, బాలచందర్, నవాబ్, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.శ్రీదేవి





**సంగెం, ఫిబ్రవరి 17,(ప్రజా జ్యోతి):** హనుమకొండ ఇంఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రెండవ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి.శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మార్చి 9న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా కోర్టులో, పర్కాల మండల కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలుపారు. కావున ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని కోరారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో హనుమకొండ న్యాయమూర్తులు బి.శ్రీనివాసులు, డి.యల్.యస్.ఏ. ఇంఛార్జి కార్యదర్శి జె. ఉపేందర్ రావు, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.శ్యాంసుందర్ రెడ్డి పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు, బ్యాంక్ చిట్ ఫండ్ మేనేజర్లు, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు. లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కార దిశగా సహకరించాలని అధికారులను కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరు తమవంతుగా సహకరించాలని కోరారు.



## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుక

**వెంకటాపురం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్రం సాధించి పదేళ్లలో అభివృద్ధి పథంలో నడిపించిన కారుణ జన్ముడు కల్వకుంట్ల. చంద్రశేఖరరావు అని జిల్లా నాయకులు గొడవర్తి. నరసింహమూర్తి అన్నారు. కెసిఆర్ 70వ పుట్టినరోజు సందర్భంగా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో సీనియర్ నాయకులు వేల్పూరి.లక్ష్మీనారాయణ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప.రాంబాబు,ప్రధాన కార్యదర్శి పిల్లారిశెట్టి. మురళి, అధికార ప్రతినిధి డర్ర.దామోదర్,సీనియర్ ఉద్యమ నాయకులు చిడెం.రవికుమార్,ముడుంబా శ్రీనివాస్, చిటెం. రవి, ఉపాధ్యక్షులు జాగర.శివాజీ యాదవ్,శాంతమూర్తి యాదవ్, బొల్లె.శంకర్రావు,మాజీ సర్పంచులు నారాయణమ్మ, సమ్మయ్య, నాయకులు అచ్చ. నాగేశ్వరరావు,శ్రీను,నెహ్రూ,మహిళా అధ్యక్షురాలు పెనుమత్స. మాధురి,మాజీ అధ్యక్షురాలు జానకమ్మ, కృపావతి, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చారిత్రాత్మకం

✻ జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర శా సనసభలో శుక్రవారం రోజున బీసీ కుల గణనకు తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి కుల గణనకు 150 కోట్ల నిధులు కేటాయించడం చారిత్రాత్మక ఘట్టమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీ య ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ అన్నారు.కుల గణన వల్ల రాజకీయంగా సామాజికంగా వెనుకబడ్డ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల కు న్యాయం జరుగుతుంది కుల గణనకు తీర్మానం చేయడమే కాకుం డా చట్టబద్ధత కల్పించాలని కుల గణన పూర్తి కాగానే బీసీల పంచా యతీరాజ్ రిజర్వేషన్లను 22 నుండి 42 శాతానికి పెంచాలని అలాగే రాబోయే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని ప్రతి మండలానికి బీసీ గురుకులాలను ఏర్పాటు చేసి సొంత భావనలను నిర్మించి బీసీ స్కాల ర్షిప్లను పెంచాలని శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హా మీ మేరకు శాసనసభలో తీర్మానం చేసి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి నిధులు కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కనపర్తి, రేపాక గ్రామాల మధ్య నిలిచిపోయిన రోడ్డు నిర్మాణం



**రేగొండ, ప్రజా జ్యోతి: ఫిబ్రవరి 17:** గత తెలంగాణ ప్రభుత్వంలో రేగొండ మండలం కనపర్తి ,రేపాక గ్రామాల మధ్య మొదలైన రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాకముందే అకస్మాత్తు గా పనులు నిలిపివేశారు. తిరిగి రోడ్డు నిర్మాణం త్వరగా చేపట్టాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కాంగ్రెస్ గవర్నమెంట్‌ని కోరుకుంటున్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల( ప్రజా జ్యోతి)ఫిబ్రవరి 17,** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 70 వ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషిచేసి బంగారు తెలంగాణగా మార్చిన ఘనుడు కేసీఆర్ అని అన్నారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. పిఎసిఎస్ చైర్మన్ కుమ్మం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎరుగొండ గణపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏరుగొండ రాజేందర్ గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క, నాయకులు శ్రీదేవి, ఎంపీటీసీలు జంబుల తిరుపతి కట్కూరి పద్మ, మాజీ సర్పంచులు మహేందర్, శ్రీను, నాగరాజు, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్, యూత్ అధ్యక్షులు మాసు రమేష్, నాయకులు జన్నె యుగేందర్, పిట్ట సురేష్, నాగరాజు, శ్రీను, రవి, రమణాచారి, వీరస్వామి, శంకర్, రాజు, కిరణ్, దేవేందర్ రెడ్డి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో కి,కాంగ్రెస్ నాయకుల సన్మానం

**శాయంపేట ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** మండల కేంద్రానికి నూతనంగా వచ్చినటువంటి ఎంపీడీవో పని చంద్ర ని శనివారం కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వైనాల కుమారస్వామి చిందం రవి తడక కుమారస్వామి నిమ్మల రమేష్ సతీష్ రాజ్ కుమార్ పత్తి శీను మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**టేకుమట్ల ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి న్యూస్:** మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ జాతి పిత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ రథ సారథి తెలంగాణ జాతిపిత,జన హృదయ నేత తెలంగాణ రాష్ట్ర, స్వతంత్ర్యాయోధుడు, అని కొని యాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకు నూరి. తిరుపతి, వైస్ ఎంపీపీ పోతన వెని ఐలయ్య, ఆది రఘు, పెరుమాండ్ల. మొగిలి, సంగి. రవి, పింగిలి వెంక టేశ్వర రెడ్డి, కూర సురేందర్ రెడ్డి ,మారం.లింగా రెడ్డి, బొ ల్లు సరోతం రెడ్డి,నిమ్మల.స్వామి, మారపెల్లి కొమురయ్య, సంగీ.శంకర్, మొగిలి, యూత్ నాయకులు నానవెని. కు మార స్వామి, శాస్త్రాల.రాజు, మహేందర్,తిరుపతి కార్యకర్త లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**శాయంపేట ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జరిగిన అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తూ శనివారం కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు లడే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతిరావు పూలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రతిపదకన సమగ్ర కులగనన చేయడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టడం హర్షనీయమన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎంత జనాభా ఉంటే అంత వాటా ఉండాలని ఆయన ప్రతిపాదనలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. గత పది సంవత్సరాలుగా బీసీల గురించి పట్టించుకోని ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడు చట్టం తేవాలని మాట్లాడడం దురదృష్టకరమన్నారు. ముఖ్యంగా బీసీలు రాజకీయంగా సామాజికంగా ఎదగడానికి ఈ కుల గణన దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వైనాల కుమారస్వామి చిందం రవి, తడుక కుమారస్వామి నిమ్మల రమేష్ నాగేశ్వరరావు సతీష్ వాల్పదాసు రాము మార్కండేయ వీరన్న చంద్రమౌళి తిరుపతి మోర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్



**మరిపెడ,ఫిబ్రవరి17,(ప్రజా జ్యోతి)** మరిపెడ మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు వారి టాలెంట్ ని వెలికి తీయడం కోసం శనివారం టాలెంట్ టెస్ట్ మున్సిపాలిటీ కేంద్రంలో వున్నా ఠాగూర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ కు 800 మంది విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ కు హాజరయ్యారు ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు మార్చ్‌లో జరగనున్న పబ్లిక్ ఎగ్జామ్స్ భయం పోగొట్టడం కోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ వీరబాబు అన్నారు విద్యార్థులకు ఫస్ట్ బహుమతి 5000 రూపాయలు రెండవ బహుమతి 3000 రూపాయలు మూడో బహుమతి 2000 రూపాయలు మనీ రూపంలో ఇవ్వడం జరుగుతుందని వారు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భూక్య కళ్యాణ్ అజ్మీర అరవింద్ నవీను హనుమంతు సాయి అజిత్ కేశవ ప్రణయ్ బాబురావు భాస్కర్ ఠాగూర్ కాలేజ్ ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి రమేష్ వివిధ స్కూల్స్ యాజమాన్యాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సృజనాత్మకత పెయింటింగ్‌లో రాష్ట్ర స్థాయి బహుమతి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి ):** ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పోటీ పరీక్షలలో మహబూబాబాద్ నుండి కాకుండా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందులో భాగంగా పోటీ పరీక్షల్లో గీతాంజలి హై స్కూల్9వ తరగతి చదువుతున్న జీ ప్రనూష క్రియేటివ్ పెయింటింగ్ లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించడం జరిగింది.దీని పురస్కరించుకొని శనివారం భక్త రామదాసు కళా క్షేత్రం ఖమ్మం లో కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రనూషను సన్మానించి సత్కరించారు. గీతాంజలి హై స్కూల్ పాఠశాల డైరెక్టర్ కే.రామకృష్ణ విద్యార్థినికి అభినందలు తెలిపి ఇలాంటి పోటీ పరీక్షల్లో ఎప్పుడు ముందుండాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు



**మరిపెడ,ఫిబ్రవరి 17,(ప్రజాజ్యోతి) :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని పీహెచ్ సీ లోని రోగులకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావు ఆధ్వర్యంలో శనివారం పండ్లు, బ్రెడ్ అందజేశారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో మొక్కలు నాటగా, మరిపెడ బీఆర్ఎస్ కుచెందిన యువత రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. గుగులోత్ రవి నాయక్, బీఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్, కో ఆప్షన్ మక్సూద్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గంట్ల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి కొమ్ము భరత్ కుమార్, నాయకులు గంధసిరి కృష్ణ వస్రాం, అలువాల శ్రీను, భాస్కర్ నాయక్, యువ నాయకులు స్టాలిన్, వీరన్న, నర్సయ్యా, రెడ్డి, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌తోనే సమాజ ప్రగతి



**మరిపెడ ఫిబ్రవరి17 (ప్రజా జ్యోతి):** భౌతిక రసాయన శాస్త్ర మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరంల సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో నిర్వహించారు. మరిపెడ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనా చారి ప్ర శ్న పత్రాల లింకును విడుదల చేసి ఆన్లైన్ పద్ధతిలో పోటీలను ప్రారంభించినారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సైన్స్ తోనే సమాజ ప్రగతి జరుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రశ్నించే , పరిశోధించే తత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండెపుడి విద్యార్థులు బోడపట్ల మనోహర్, పెదబోయిన చందనలు మొదటి , రెండు స్థానాలలో నిలిచినారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మధు, కేదారి, రాజు, మొగిలి ,ప్రకాష్, స్వప్న, శౌరి , జహెదా బేగం లు పాల్గొన్నారు.

## అయోధ్య పురం ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**గూడూరు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అ యోధ్య పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనం గా జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ ప్రతిభను కనబరిచారు ప్రధానోపాధ్యాయుడుగా బ్యూటీ డీఈవోగా జస్వంత్ ఎంఈఓగా కరిష్మా ఉపాధ్యాయులుగా 20 మంది విద్యార్థులు వ్యవహరించడం జరిగింది ఈ సందర్భంగా అత్యుత్తమ బోధన చేసిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ బ హుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఉత్సాహభరితమైన వాతావరణంలో స్వయం పరిపాలన దినో త్సవం జరిపించుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థులు ఖమ్మం లక్ష్యంగా పెట్టుకు న్నటువంటి ఏ విషయంలోనైనా కృషి చేస్తే ఫలితం సాధించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షాహిద్ జగదీశ్వర్ చంద్రమౌళి నవీన్ వెంక టయ్య లక్ష్మీపతి రమేష్ కళ్యాణి జ్యోతిరావు శ్రీనివాస్ రాంబాబు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



**చిట్యాల( ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 17,** మండల కేంద్రంలోని రామ్ నగర్‌లో ఇటీవల మృతి చెందిన సరిగమల సమ్మక్క, సర్వముల రవి కుటుంబాలకు శనివారం అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య ఆధ్వర్యంలో మండల కమిటీ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం 25 కిలోల చొప్పున మృతుల కుటుంబాలకు బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నె యుగంధర్, ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, బిక్షపతి, మండల అధ్యక్షులు సరికొమ్ముల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్, నాయకులు పుల్ల ప్రతాప్,, గుర్రపు రాజమౌళి, గురుకుంట్ల కిరణ్, తిరుపతి, చందర్, మహేష్, రమేష్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

✻ బల్గూరి తిరుపతిరావు



**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించాడని, కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిలాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్వర రావు , సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మంద సుధాకర్, పిడిసిల్ల మాజీ సర్పంచ్ నానకంటి ప్రభాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు ఎలిటి నరసింహారెడ్డి,గడ్డం రాజు గౌడ్, కత్తి రాజు గౌడ్ ,మాజీ డైరెక్టర్ ముడుపు రవి , నాయకులు చెక్క శ్రీధర్, జనార్ధన్, మంగళంపల్లి శ్రీనివాస్, దేవనూరి కుమార్, రామస్వామి, బొల్లెపల్లి తిరుపతి, కేసీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు వెళ్లే ప్రజలు పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి

✻ సీఐ రంజిత్ రావు

**శాయంపేట ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:** మేడారం జాతరకు వెళ్తున్న సమయంలో చోరీలు జరిగే అవకాశం ఉన్నందున మేడారం జాతరకు వెళ్లే ప్రజలు స్థానిక పోలీస్ స్టేషన్ నందు సమాచారం అందించాలని సీఐ పి రంజిత్ రావు తెలిపారు. మేడారం జాతరకు వెళ్లే సమయంలో చోరీలు జరిగే అవకాశం ఉన్నందున ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను భద్రపరచుకొని తాళాలు వేసి వెళ్లాలి అన్నారు . మీ ఇంటి పక్కన ఉన్న వారిని మీ ఇల్లును గమనించమని చెప్పి వెళ్లాలన్నారు. మీరు లేని సమయం లో మీ ఇంటి వద్ద చోరీ జరిగినట్లు మీకు తెలిసినట్లుయితే 100 కి ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు. గ్రామాలల్లో కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.వేగం కన్నా ప్రాణం మిన్న కావున మీరు వెళ్లే వాహన డ్రైవర్లకి వాహనాన్ని నిదానంగా నడపాలని చెప్పాలి అన్నారు.



## ఘనంగా బి.ఆర్.ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి)
తుంగతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ తెలంగాణ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు,బీఆర్ఎస్ పార్టీ



శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేసీఆర్ తెలంగాణ ప్రజలకు తండ్రి లాంటివాడని ఒకవేళ తెలంగాణను సాధించకపోతే తెలంగాణలోని ప్రజల బ్రతుకులు దయనీయంగా ఉండేవని ఆయన అన్నారు. ప్రతి ఒక్క యువ నాయకునికి కెసిఆర్ ఆదర్శమని ఆయన కొనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆశించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్,గొపగాని శ్రీనివాస్, గోపగాని రమేష్, పులుసు వెంకటనారాయణ, మల్లెపాక వెంకన్న,తడకమళ్ల రవికుమార్, ఉప్పుల నాగమల్లు,నజీర్, మల్లేష్.. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు

నాగారం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి
నాగారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు శనివారం నాడు నాగారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నాగారం ఎక్స్ రోడ్డులో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించినారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండెగాని అంబయ్య గౌడ్. మండల పార్టీ ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు. అధికార ప్రతినిధి చంద్రమౌళి. నాయకులు చిప్పలపల్లి సోమయ్య. కూర %శీ% వెంకన్న. ఎల్లయ్య .రామ్మూర్తి. రాములు. అంజయ్య . ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుకూరి చిరంజీవి.సైదులు. ప్రేమయా. నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## కొండ మల్లేపల్లి నూతన ఎంపీడీఓ గా రామ్ రెడ్డి

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)
కొండ మల్లేపల్లి మండల నూతన ఎంపీడీఓ గా రామ్ రెడ్డి భాధ్యతలు స్వీకరించారు. గతంలో కొండ మల్లేపల్లి ఎంపీడీఓ గా పని చేసిన బాలరాజు రెడ్డి నాగర్ కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన ఎంపీడీఓ గా రామ్ రెడ్డి బాధ్యతలు



స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ రామ్ రెడ్డికి కార్యాలయ సిబ్బంది, మండలంలోని వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన రామ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. పాలన సజావుగా సాగేందుకు, సమస్యల పరిష్కరనికి మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలి అని వారు అన్నారు.

## హెరిటేజ్ ఫుడ్స్ ఆద్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు

నిడమనూరు, ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి):(
తిపురారం మండల పరిధిలోని అంజనపల్లి గ్రామంలో శనివారం హెరిటేజ్ పాల సేకరణ కేంద్రం నిడమనూరు తరుపున పాడిరైతులకు పశు పోషణ, పాల సమృద్ధి, పాల ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు, పాల ప్రాముఖ్యత వాటి అభివృద్ధి , అధిక లాభాలు గురించి వివరించారు. అదేవిధంగా రీజనల్ హెడ్ నర్సింగరావు మాట్లాడతు సబ్సిడీపై పశువుల దాణ,మీనరల్ మిక్సర్, డి వార్మింగ్ మందులు అందుబాటులో ఉన్నాయని రైతులకు సూచించారు.పాడి రైతులకు ఉచిత ప్రమాద భీమ పశువులకు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎవరైన రైతు ప్రమాదానికి గుర్తైచనిపోతే వారి కుటుంబానికి రూ.2 లక్షలు ప్రమాద భీమాను అందిస్తుందన్నారు.ఇతర ప్రమాదాలకు గురై హాస్పిటల్ లో అడ్మిట్ అయితే వైద్య ఖర్చుల నిమిత్తము రూ.50 వేలు రైతులకు ఇస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజరు హాఫీజుల్లా ఖాన్, పాడి ప్రతినిధులు ఆర్ వెంకటేశ్వర్లు,బి.శ్రీనివాస్, గ్రామ పాడి రైతులు, తదితరులు,పాల్గొన్నారు.

## జామియా ఇస్లామియా అరేబియా పాఠశాల లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

భువనగిరి,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి న్యూస్ )
భువనగిరి పట్టణంలోని ఖదీమ్ జామియా,ఇస్లామీయ అరేబియా,జలీల్ పుర పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులు గా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యా బోధనలు పాటించారు.విద్యార్థులు వ్యవహరించిన పాత్ర అందర్నీ ఆకట్టుకుంది.మెహరీన్ ఫాతిమా,జిల్లా విద్యాధికారిగా, సన మహీన్వ్,మండల విద్యాధికారిగా మెహ్రీన్ ప్రధాన ఉపాధ్యాయులు పాత్ర పోషించారు.అనంతరం ఇట్టి స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ కమిటీ అధ్యక్షులు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు,విద్యార్థుల యొక్క భవిష్యత్తును ఉజ్వలంగా మార్చడంలో ఉపాధ్యాయుల పాత్రకి కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు పురుషోత్తం రెడ్డి,స్కూల్ కమిటీ ప్రధాన కార్యదర్శి కాజమ్ అహ్మద్ గౌరవ అధ్యక్షులుముస్తాక్ చౌదరి అతా ఉర్ రెహమాన్, కోశాధికారి,రహీముద్దీన్ స్కూల్ కమిటీ ఉపాధ్యక్షులు షకీల్, ముస్తఫా ఖాద్రి,ఘఫ్ఫార్ చౌదరి, అమీరుద్దిన్ , సుజావుద్దిన్,హసన్ఉద్దీన్,



ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే చేపట్టడం అభినందనీయం

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్...

కోదాడ టౌన్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి
ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం అవుతున్న తరుణంలో గత ప్రభుత్వం చేపట్టలేని బీసీ కుల గణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గనుల సర్వేను చేపట్టాలని శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం



చాలా హర్షనీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అన్నారు. కోదాడ పట్టణంలో శనివారం ఆయన మాట్లాడుతూ..కుల గణన వలన బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, విద్యా, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలలో న్యాయం జరుగుతుంది అన్నారు. దామాషా ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ తిరిగే అవకాశం ఉంటుందని, బీసీ జనాభాలో ఇంకా వెనుకబడిన బీసీ వర్గాల వారికి రాజకీయ ప్రాధాన్యత పెరుగుతుంది అన్నారు. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి బీసీ వర్గాలకు ఖర్చు చేయడం వలన ఆర్థిక వెసులుబాటు కల్పించడం జరుగుతుందని, కుల గనన సర్వే చేపట్టాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి ,ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుక

కోదాడ టౌన్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి
కోదాడపట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి అర్ ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు శనివారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్



మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని కొనియాడారు. కెసిఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే, పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. విద్య వైద్యం వ్యవసాయం ఇలా అనేక రంగాలలో దేశంలోనే అగ్ర పథాన తెలంగాణ నిలిచిందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికితెలంగాణఎదిగిందని,పట్టణాలు అభివృద్ధి సాదించాయని అన్నారు. కెసిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో అన్నీ తానై చక్రం తిప్పుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగి

### సంబంధం లేని బిల్లులపై సంతకాలు
### మండిపడ్డ కమీషనర్ బిల్లులు నిలిపివేత
### ఆమె పెత్తనం.. తట్టుకోలేక పోతున్నామంటూ కార్మికుల ఆవేదన
### చైర్మన్ అండతోటే రెచ్చిపోతుందంటూ గుసగుసలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి17, ( ప్రజా జ్యోతి ):
పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ మున్సిపాలిటీలో..... ఆమె కాంట్రాక్ట్ బేసిక్ లో పనిచేస్తున్న చిరు ఉద్యోగి.... కానీ చైర్మన్ తర్వాత అన్ని తనేనంటూ.... సంబంధం లేని శాఖలపై కూడా అజమాయిషీ చలా ఇస్తుందంటూ.... పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల దర్జాగా సంబంధంలేని శాఖ బిల్లులపై కూడా తానే సంతకం పెట్టి కమిషనర్ కు అందజేయడంతో.... అవాక్కయిన సదరు కమిషనర్ బిల్లులపై సంబంధం లేని వారు సంతకాలు పెట్టారంటు... వాటిని పెండింగులో ఉంచినట్లు సమాచారం.... ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీలలో భాగంగా కమిషనర్ బదిలీ కాగా.... చైర్మన్ అండదండలతోటే కాంట్రాక్టు ఉద్యోగి అయినా అన్ని శాఖల సిబ్బందిపై పెత్తనం చాలా ఇస్తుంది అంటూ.... ఆమె పెత్తనం తట్టుకోలేకపోతున్నామంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.... మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఓ శాఖలో కాంట్రాక్ట్ బేసిక్ లో చిరుద్యోగి గా పనిచేస్తున్న ఉద్యోగి ఆమె.మున్సిపాలిటీ పరిధిలోని పర్యావరణానికి సంబంధించిన మొక్కల పెంపకం, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయటం, సక్రమంగా వాటి ఎదుగుదలను చూసుకోవటం తదితర పనులు చేపట్టాల్సి ఉండగా, మున్సిపాలిటీలోని అన్ని శాఖల సిబ్బందిపై అజమాయిషీ చేస్తుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా పారిశుద్ధ్య విభాగం లోని వాహనాల కార్మికులపై వారికి విధుల కేటాయింపు,వాహనాల మెయింటనెన్స్ జీతాలకు సంబంధించిన బిల్లులు చేయడం తదితర పనులన్నీ ఆమె చక్కబెడుతుందంటూ, తన మాట వినని వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తుందంటూ ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ చేయాల్సిన పనులన్నీ సదరు చిరుద్యోగే చక్కబెడుతుందని, కొద్దిరోజుల క్రితం సానిటరీ సిబ్బంది, చెత్త చేరవేసే వాహనాల మెయింటేనేన్స్ సంబంధించిన బిల్లులపై కూడా దర్జాగా ఆమె సంతకాలు చేసి మంజూరి కోసం కమిషనర్




ముందు పెట్టిందని సమాచారం. బిల్లులపై శాఖకు సంబంధంలేని ఆమె సంతకాలు ఉండటంతో అవాక్కైన సదరు కమిషనర్ ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బిల్లులను పెండింగ్ లో పెట్టినట్లు తెలిపారు. ఆపై కొద్ది రోజులకే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీలలో భాగంగా కమిషనర్ బదిలీపై వెళ్ళాడు. సదరు చిరుద్యోగి అన్ని శాఖలపై అజమాయిషీ చలాయించదానికి చైర్మన్ అండదండలు ఉన్నాయంటూ ఆరోపణలు వ్యక్తమవుతుండగా,ఆమె పెత్తనం తట్టుకోలేకపోతున్నామంటూ పారిశుద్ధ్య విభాగం లోని కార్మికులు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చింతపల్లి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)
మండలంలోని కుర్మెడు ఎక్స్ రోడ్డులో ఉన్న నవోదయ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాద్యాయులుగా,అధికారులు, ప్రజాప్రతినిధులగా వ్యవహరించారు.వీరిలో





కలెక్టర్ గా షాహిస్తా అఫ్రిన్,డిఈఓ గా శివశంకర్,ఎంఈఓ గా చింటూ,ఎమ్మార్వో గా నదియా జహరిన్, ఎంపీడీవో గా సిహెచ్, హర్షిత, ప్రధానోపాధ్యాయురాలుగా జి. నవ్య. ఎమ్మెల్యేగా సుశాంత్ బాధ్యతలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ అనంతుల జంగయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి కుంభం శ్వేతా శ్రీశైలం, పాఠశాల సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## 3.15 లక్షల రూపాయల నిధులతో గ్రామాల అభివృద్ధికి సహాకారం

### గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



అనంతగిరి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)
3.15 లక్షల రూపాయల నిధులతో గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుందని ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు.వాయిలసింగవరం అమీనాబాద్ గ్రామంలోని ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల మట్టి రోడ్లను సీసీ రోడ్లను మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మండలానికి 3 కోట్ల15 లక్షల రూపాయలు మంజూరు చేయించారని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి,నియోజకవర్గ నాయకులు బుర్రా పుల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కంటూ వేణు,పంచాయతీ కార్యదర్శి మౌలానా, మండల కార్యదర్శి గద్దె రామారావు,మండల బిసి సెల్ కార్యదర్శి వీరబోయిన నాగరాజు,6వ వార్డు మాజీ సభ్యురాలు కొల్లు స్వప్న,గ్రామ పెద్దలు కొల్లు సుబ్బారావు గ్రామపంచాయితీ సిబ్బంది విజయ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి దాహార్తిని తీర్చడమే ధ్యేయం

### ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

ప్రజా జ్యోతి (ఫిబ్రవరి 17):
కొండమల్లేపల్లి మండలం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచనల మేరకు వేసవికాలం దృష్ట్యా కొత్త బావి గ్రామ పంచాయతీ



లో బోర్ ప్రెస్సింగ్ చేపించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు,ఎంపీటీసీ రాణి రాజు నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్ , మాజీ ఎంపీటీసీ రామస్వామి పిల్లి కృష్ణ యాదవ్ ఏరుకొండ రాము, మవిల్ల శేకర్ యాదవ్, జబ్బు యాదగిరి, నవీన్, బుచ్చయ్య, యాదయ్యా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థి ఇన్స్పైర్ ప్రాజెక్ట్

నడిగూడెం, ఫిబ్రవరి 17 ,ప్రజా జ్యోతి:
నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి పృథ్వి తయారుచేసిన "లైఫ్ సేవింగ్ స్టిక్" ఇన్స్పైర్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా



సైన్స్ అధికారి దేవరాజు తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు రాత్రిపూట పొలాల వద్ద పనిచేసే వారికి పాముకాటు వంటి వాటి బారిన పడకుండా ఉపయోగపడుతుందనిరైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. తమ స్కూల్లో చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయి ఎంపిక కావటం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, మండలంలోని పలువురు ప్రముఖులు పృథ్వి ని అభినందించారు

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

నడిగూడెం, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో నడిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కెసిఆర్ 70వ జన్మదినం వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి



వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి గా కాళేశ్వరం జలాలతో బీడు భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరధుడు కెసిఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శీను, నాయకులు అనంతల మహేష్, బోల్లం శ్రీను, మౌలానా, జానీ మియా, జలీల్, పెంటు సాహెబ్, తంగేళ్ల లింగయ్య, కన్నెబోయిన, మురళీకృష్ణ, బడే సాహెబ్, బడుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దశదిన కర్మ కు హాజరైన చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)
మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొండగడుపుల శ్రీకాంత్ సోదరుడు ఉపేందర్ ఇటీవల గుండెపోటు తో మరణించగా శనివారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా నాయకులు రేతినెని శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపేందర్ చిత్ర పటానికి పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పంతులు కుటుంబానికి ఎస్ఐ సుమలత రామకృష్ణ ఆర్థిక సాయం అందజేత

తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)
రావులపల్లి ఎక్స్ రోడ్ తండా కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోతు పంతులు 80 సంవత్సరాలు ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన నిర్మల్ జిల్లాకు చెందిన ఎస్సై సుమలత రామకృష్ణ గారు దహన సంవత్సర నిమిత్తం తన తమ్ముడు సురేందర్ ద్వారా 3000 రూపాయలు పంతులు కుమారుడు గుగులోతు వీరన్న కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శంకర్, గుగులోతు సురేందర్,హేమ,భాస్కర్, సంతోష్, యాకు, కాలు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన అధ్యాపకుడికి సన్మానం



**(ప్రజా జ్యోతి నందిపేట్)** ఎక్కిస్వి సదికే హిందీ కహనియోమే నౌకరి సెషవర్గ్కి సమస్యయే' అనే అంశంపై డాక్టరేట్ సాధించిన అధ్యాపకుడికి నందిపేట్ మండల కేంద్రంలోని రెహమానియ మస్జిద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధిస్తున్న నందిపేట్ గ్రామానికి చెందిన జాఫర్ కు హిందీ సబ్జెక్టు లో ఉస్మానియా యునివ ర్సిటీ నుంచి ఇటీవల డాక్టరేట్ లభించింది. 'ఎక్కిస్వి సదికే హిందీ కహనియోమే నౌకరి సెషవర్గ్కి సమస్యయే' అనే అంశంపై ఆయన పరిశో ధన చేసి పి ఇచ్ డి పొందారు. . తమ గ్రామ లోని రాజ్ నగర్ దుబ్బా కి చెందిన జాఫర్ రాష్ట్రస్థాయి గుర్తింపు పొంది డాక్టర్ బిరుదు పొందడం తమ కాలోని వాసులకు గౌరవంగా ఉందని మస్జిద్ కమిటీ మాజీ అధ్యక్షుడు రియాజ్ పేర్కొన్నారు. విధ్యార్థులు , యువకులు అధ్యపకుణ్ణి ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదివి విజయాలు సాధించాలనే ఉద్దేశంతో రహమనియ మస్జీద్ కమిటీ అద్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టామని అధ్యక్షుడు షేక్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆయ్యుబ్ కమిటీ సభ్యులు సలీం తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**రుద్రూర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ - 5 లో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, జడ్పిటిసి నారోజీ గంగారాం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, పార్టీ గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారాం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, పత్తి నవీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ ప్రతిమ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17 :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు రఫిక్ ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి, ఆస్పత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అహర్నిశలు కృషిచేసి, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఏకార్ పాషా, రైతు సమన్వయ జిల్లా నాయకులు మౌలానా, బిఆర్ఎస్ నాయకులు తిరుపతి రాము, ముఖిద్, సుధాకర్, అబ్బయ్య, హనుమాన్లు (బుజ్జి), ప్రభాకర్, గంగాధర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ పరిశీలించిన ఎంఈఓ



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17 :** రెంజల్ మండలంలోని ఆదర్శ పాఠశాల మరియు తాడిబిలోలి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ పరిశీలించినట్లు మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు తెలిపారు. శనివారం పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల యొక్క అంతర్గత మార్కులను సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులు వారి యొక్క సబ్జెక్టుల నైపుణ్యత పై రికార్డ్ చేసినటువంటి వాటిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్లు సోమలింగం గౌడ్, వెంకటలక్ష్మి, ప్రిన్సిపల్ బలరాం, ప్రధానోపాధ్యాయులు రేఖ, ఉపాధ్యాయులు రాజేందర్ సింగ్, చిన్నప్ప, జైనుల్, సునీల్, నరసింగరావు, దాములు, సుష్మ, జ్యోతి, రవీందర్, సంధ్య, తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం.. పారిశుద్ధ్యమా నువ్వెక్కడ

**బిచ్కుంద ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో ఏ ఇంట్లో చూసినా ఎవరో ఒకరు జ్వరంతో మంచం పట్టారు. గ్రామాల్లో దోమలు స్వైర్య విహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం పడకేసింది. దీంతో గ్రామంలో దోమలు స్వైర విహారం చేసి ప్రజలను కాటు వేస్తుండడంతో గ్రామాల్లోని ప్రజలు తీవ్ర జ్వరాలతో డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్నారు. ప్రైవేటు దావఖానాలుకు పోయి స్థాయికి మించి ఖర్చులు పెడుతున్నారు. ఇంత జరుగుతున్న గ్రామ పంచాయతీ పాలకవర్గ మాత్రం గ్రామాల్లో పారిశు ధ్యం పనులు చేపట్టడం లేదు. మురికి నాళాలు పూడిక తీయకపోవడంతో మురికి వాసన కంపు కొడుతుంది. దీంతో దోమలు పుట్టగొడుగుల పుట్టుక వస్తున్నాయి. చేసేది లేక గ్రామ ప్రజలు సొంత ఖర్చులతో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసి ఎవరి వాళ్లే చల్లుకుంటున్న దృశ్యం చూడాలంటే బిచ్కుంద మండల కేంద్రంలోని 14వ వార్డుకుపోవాల్సిందే.. ఆ వార్డులో పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు పరిశు ద్ధ లోపంతో తీవ్ర దుర్గంధం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటు పాలకవర్గం అటు మండల అభివృద్ధి అధికారులు గ్రామాన్ని సందర్శించకపోవడంతో పాటు ఇటు వైద్య బృందం కూడా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తామే సొంత ఖర్చుతో బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసి చల్లుకుంటున్నమని వారు ఆవేదనతో తెలుపుతున్నారు. ఇటీవల జరిగిన బిచ్కుంద గ్రామసభ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం గమనార్హం ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ గ్రామంలోని ఆరో వార్డును సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.



## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

**రాజంపేట్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలోని ప్రతి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థుల చొప్పున రాజంపేట మండల లోని అన్ని పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఆన్లైన్ విధానంలో సాగిన పరీక్షలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల రాజంపేట విద్యార్థి డి ప్రణీత్ ప్రథమ స్థానంలోనూ, తలమడ్ల ఉన్నత పాఠశాల విద్యార్థి సిహెచ్ అజయ్ ద్వితీయ స్థానాన్ని పొందడం జరిగింది. పరీక్షలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ఈశ్వర్ జ్ఞాపికలను అందజేసి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో కూడా మంచి మార్కులతో ప్రతిభను కనబరచాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, చక్రపాణి, సాయిరెడ్డి, రమేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, జబ్బర్, సిద్ధికి, త్రివేణి, శ్రీవిద్య, ఆంజనేయులు, రేణుకా దేవి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఆవేదనలకు
## గురికావద్దు మంచి ఆలోచనలతో చదువుకోవాలి

– గురుకుల బాలికల పాఠశాలలో షీటీంపై విద్యార్థులకు అవగాహన



**ఎల్లారెడ్డి ఫిబ్రవరి- 17(ప్రజా జ్యోతి)** షీటీంపై శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థినియులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీమ్ పోలీసులు మాట్లాడుతూ బాలికల భద్రతే షీటీం లక్ష్యమన్నారు. పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై కూడా దృష్టి సారించాలన్నారు. క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సభావత్ వినోద్, షీటీం పోలీసులు సుప్రజా, శ్రీనివాస్,ప్రిన్సిపాల్ మౌనిక, ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

### మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ
## అధ్యక్షుడుగా మాలోత్ నౌసిలల్ నాయక్

– కార్య నిర్వాహక అధ్యక్షుడిగా మినుకూరి బ్రహ్మానందరెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 17** శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు మహమ్మద్ షబ్బీర్అలీ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కైలాస్ శ్రీనివాస్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాచారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా మాలోత్ నౌసిలల్ నాయక్ బంజేపల్లీ మరియు కార్యనిర్వహణ అధ్యక్షుడుగా మినుకురి బ్రహ్మానందరెడ్డి చుక్కపూర్ వీరిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నౌసిలాల్ మాట్లాడుతూ మాపై నమ్మకంగా మండల అధ్యక్షులుగా నియమించినందుకు షబ్బీర్ అలీకి మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. అలాగే రానున్న ఎన్నికలలో మండల కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేసి అత్యధిక మెజారిటీ తీసుకు వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, బిబిపెట్ మండలఅధ్యక్షుడు సుతారి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్యాంసుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి,కొమురయ్య, పొదర్ల రామచంద్రం,శంకర్ నాయక్, స్వామీ నాయక్, శ్రీనివాస్ రెడ్డి,గంగ నర్సయ్య, సంజీవ్ నాయక్, తిరుపతి నాయక్, భన్సి నాయక్, మహేష్, సంతోష్, సుంకపక చంద్రం, సునవత్ శ్రీను నాయక్,ఆంజనేయులు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, అలి,సదర్ నాయక్, బోజ్యానాయక్, రవీందర్,రవి, పూలరాజు తదితరులు పాల్గొన్నారు..

### మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల
## చంద్రశేఖర్ రావు ఘనంగా 70వ జన్మదిన సంబరాలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 17.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గాంధీ గంజ్ ఆవరణలో కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ అధ్వర్యంలో కామారెడ్డి నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన జడ్పిటిసిలు, ఎంపీపీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల %డ% పట్టణ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ లు, మాజీ సర్పంచ్ లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం, మహిళా విభాగం మరియు అభిమానుల సమక్షంలో ఉదయం 12 గంటలకు భారీ కేక్ కటింగ్, అనంతరం 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం సిరిసిల్ల రోడ్, స్టేషన్ రోడ్, రైల్వే బ్రిడ్జి, నిజాంసాగర్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిట్టు వేణు గోపాల్ రావు, జెడ్పి వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, లోయపల్లి నర్సింగరావు, పిప్పిరి ఆంజనేయులు, మిన్కూర్ రాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, గెరిగంటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని కెసిఆర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



**ఎల్లారెడ్డి ఫిబ్రవరి -17(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలో తెలంగాణ తల్లి ప్రాంగణంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని 71వ సంవత్సరంలో అడుగుపెడుతున్నందున సందర్భంగా ఆయన సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలని భగవంతుని వేడుకుంటున్నామని అలాగే రానున్న రోజుల్లో రాజకీయపరంగా కేసీఆర్ నాయకత్వంలో మరిన్ని విజయాలను సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, నాయకులు ఇమ్రాన్, శ్రవణ్ ,పాత్తే నారాయణ, ముజ్జిబుద్దిన్, బర్కత్, నాగం రాజయ్య,మాజీ సర్పంచులు అనిల్, పాషా, రఘువీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### తాహసిల్దార్‌గా
## ఎంఏ కలీం బాధ్యతలు స్వీకరణ

**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17 :** రెంజల్ మండల తహసిల్దారుగా ఎంఎ కలీం బాధ్యతలను స్వీకరించారు. శనివారం రెంజల్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారుగా విధులు నిర్వహించినటువంటి రామచందర్ ఇటీవల బదిలీపై జిల్లా కలెక్టర్ రేటుకు తరలి వెళ్లడంతో ఆయన స్థానంలో ఎంఎ కలీం బదిలీపై రావడంతో ఆయనకు పదవి బాధ్యతలను అప్పగించినట్లు రామచందర్ తెలిపారు.

## సీజ్ చేసిన ఇసుకకు వేలంపాట



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17 :** మండలంలో ఇటీవల సీజ్ చేసినటువంటి ఇసుకకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ ఎంఏ కలీం తెలిపారు. శనివారం ఆయన పత్రికా ప్రకటనలో తెలుపుతూ మండలంలోని నీలా ,పేపర్ మిల్ గ్రామాలలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పట్టుకొని సీజ్ చేసిన ఇసుకకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు ట్రాక్టర్ల ఇసుక, మూడు టిప్పర్ల ఇసుక ను తాసిల్దార్ కార్యాలయంలో ఈనెల 22వ తేదీన వేలం వేయడం జరుగుతుందని, వేలంలో పాల్గొనవలసిన వారు డిడిని చెల్లించవలసి ఉంటుందని తాహసిల్దార్ పేర్కొన్నారు.

## కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలి

– కేసీఆర్ జన్మదిన సందర్భంగా నందిగుడిలో పూజలు చెసిన బిఆర్ ఎస్ నాయకులు



**(ప్రజా జ్యోతి నందిపేట్)** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు నందిపెట్ మండల కేంద్రం లోని నందిగుడి లో భారత రాష్ట్ర సమితి నందిపేట్ మండల అధ్యక్షుడు మచ్చుర్ల సాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి కె సి ఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటు ప్రజా జీవితం లో ఉండాలని ప్రార్తించారు. ఆ తర్వాత 70 మొక్కలు నాటరు. . రామరాజ్యం చూడలేదు కానీ కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో రామరాజ్యం చూసామని, నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు మచ్చుర్ల సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, జెడ్పిటిసి ఎర్రం ముత్యం, టౌన్ అధ్యక్షుడు భాస్కర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇంత నిర్లక్ష్యమా?
## - వృధాగా పోతున్న నీరు

– ప్రమాదపు అంచుల్లో విద్యార్థులు
– పట్టించుకొని అధికారులు



**రుద్రూర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల బోరు నుండి నీరు వృధాగా పోతున్నా కూడా పట్టించుకున్న నాదుడే కరువయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. బోర్ మోటార్ కు ఆనుకుని కరెంటు వైరు కనెక్షన్ ఉంది. ఈ బోరు నుండి నీరు వృధాగా పోవడంతో పాఠశాల ఆవరణ బురదగా తయారైంది. విద్యార్థులు నీటిని త్రాగడానికి వచ్చేటప్పుడు ఆ కరెంటు వైరు తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యే అవకాశాలు లేకపోలేదన్నారు. నీరు వృధాగా పోతున్న కూడా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి నీటిని వృధాగా పోకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భగా రోగులకు పండ్ల పంపిణీ



**సిర్గాపూర్ ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ జన్మదినం సందర్భంగా సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణి చేసిన మండల అధ్యక్షుడు సంజీవ్ రావ్ పాటిల్, భారత జాగృతి సంగారెడ్డి జిల్లా యువజన నాయకుడు అరుణ్ రాజ్ శేరికర్ బిఆర్ఎస్ నాయకులు రోగులకు పండ్లు పాలరాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ కలను సాకారం చేసిన ఉద్యమ యోధుడు కాలేశ్వరం తో రైతాంగ జీవితాల్లో వెలుగులు నింపిన రైతు బంధువుడు మిషన్ భగీరథ తో ప్రతి ఇంటికి తాగునీరు అందించిన అపర భగీరథుడు కళ్యాణ లక్ష్మితో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందించిన మేనమామ పదేండ్ల పాలనలో అఖండ భారత వానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన తెలంగాణ జాతీయ పితా గులాబీ దళపతి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాధవ్ రావ్ పాటిల్, అధ్యక్షులు రాజు గౌడ్,నర్సా గౌడ్,మాజీ సర్పంచ్ బసిరెడ్డి, సంజీవ్ రెడ్డి,సందీప్ సెట్,రమేష్, ఆర్ఘుమ్, జబ్బర్, వసీం తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారు నూతన కార్యవర్గం ఏర్పాటు



**శివంపేట,ప్రజాజ్యోతి:** మత్స్య పారిశ్రామిక సహకార సంఘం శివంపేట నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించడం జరిగింది,ఎలక్షన్ అధికారి బి,శ్రీకాంత్ ఎన్నిక నిర్వహించగా సంఘం సభ్యులు అందరూ కలిసి 9 మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,అనంతరం డైరెక్టర్లు అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కార్యదర్శి ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా కాముని నాగేష్, ఉపాధ్యక్షులుగా కోడలి నాగేష్, కార్యదర్శిగా ఎర్రబోయిన బలరాం, డైరెక్టర్లు,ఎర్ర బోయిన నర్సింగరావు, గరే బోయిన నాగరాజు,మంగోలి బిక్షపతి,అప్తగిరి గంగారం,ఏంపట్టి కృష్ణ,కోడలి కొండయ్య,మహంకాళి శ్రీకాంత్.ఏకగ్రీవం తీర్మానం చేయడం జరిగింది,కార్యక్రమంలో కాముని కిషన్,కరెబాల్ సత్తయ్య,బండారి శంకర్,మంగోలి శంకర్, పూస బాబు, పూస నాగరాజు,కాముని మల్లేష్,రాంసారంఆంజనేయులు, కోడలి ఉదయ్ మంగోలి శివరాం, అప్తగిరి పెద్ద కిషన్, చిన్న కిషన్, వెంపటి శంకరయ్య,మంగోలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గంగా మాత గుడి ప్రారంభోత్సవానికి ఆహ్వానం



**శివంపేట,ప్రజాజ్యోతి:** శివంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగ మాత దేవాలయం ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రికను శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ శంకర్,గుర్రాల నరసింహులు,తిమ్మాపూర్ గ్రామ ప్రజలు.

# మార్చి 9న లోక్ అదాలత్

* రాజీమార్గం ద్వారా కేసులు సత్వార్ పరిష్కారం చేసుకోవాలి
* సీనియర్ సివిల్ జడ్జ్ సూరి కృష్ణ




**జహీరాబాద్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ కేంద్రమైన శనివారం నిర్వహించినజహీరాబాద్ పట్టణ కేంద్రంలోని కోర్టు కార్యాలయం ప్రాంగణంలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మార్చ్ 09 / 2024 నాడు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్ అనేది ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి, ఇది న్యాయస్థానంలో లేదా వ్యాజ్యానికి ముందు దశలో పెండింగ్ లో ఉన్న వివాదాలు కేసులను సామ రస్యంగా పరిష్కరించుకునే రాజీ చేసుకునే వేదిక లోక్ అదాలత్లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. న్యాయ స్థానంలో పెండింగ్లో ఉన్న విషయం లోక్ అదాలత్‌కు సంప్రదించవచ్చు, ఆ తర్వాత పరిష్కరించ బడినట్లయితే, ఫిర్యాదులు / పిటీషన్ పై వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించ బడుతుంది. లోక్ అదాలత్‌లలో కేసులను నిర్ణయించే వ్యక్తులను లోక్ అదాలత్‌ల సభ్యులు అంటారు, వారికి చట్టబద్ధమైన రాజీదారుల పాత్ర మాత్రమే ఉంటుంది. న్యాయపరమైన పాత్ర ఉండదు, అందువల్ల వారు లోక్ అదాలత్‌లో కోర్టు వెలుపల వివాదాన్ని పరిష్కరించు కోవడానికి మాత్రమే పార్టీలను ఒప్పించగలరు. కేసులు లేదా విషయాలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రాజీచేయడానికి లేదా పరిష్కరించు కోవడానికి ఏ పక్షాన్ని ఒత్తిడి చేయకూడదు లేదా బలవంతం చేయకూడదు. లోక్ అదాలత్ దాని స్వంత సందర్భంలో సూచించిన విషయాన్ని నిర్ణయించదు, బదులుగా పార్టీల మధ్య రాజీ లేదా సెటిల్మెంట్ ఆధారంగా అదే నిర్ణయించ బడు తుంది. సభ్యులు తమ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకునే ప్రయత్నంలో పార్టీలకు స్వతంత్ర, నిష్పక్షపాత పద్ధతిలో సహాయం చేస్తారు.

ముఖ్యంగా బ్యాంకులలో మొండి బకాయిలు, రైతు లు వారి అవసరాల కొరకు మాడిగేస్, పంట పెట్టుబడి లోన్ పద్ధతుల్లో లోన్లు తీసుకోవడం జరుగుతుందని వారు ఏదో ఆర్థిక బాధల వల్ల కట్టలేకపోతే వారికి ప్రత్యేక రాయితీలు, వడ్డీ మాఫీ లాంటి ప్రత్యేక రాయితీలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు మాణిక్ పాటిల్, ప్రధాన కార్యదర్శి సంతోష్ సాగర్, న్యాయవాది సోమ శేఖర్, ఇతరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ రవాణా అధికారి సూర్యాపేటకు బదిలీపై వెళ్లిన జయప్రకాశ్ రెడ్డి



**జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్):** నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల పస్తాపూర్ గ్రామ శివారులో ఆర్టీవో ఆఫీస్లో నిధులు నిర్వహిస్తున్న రవాణా శాఖ అధికారి జయప్రకాశ్ రెడ్డి సూర్యాపేట్ టౌన్ కు బదిలీ అయ్యారు. శనివారం వారు రిలీవ్అయి అనంతరం వారు మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణ నియోజకవర్గం ప్రజలకు నారాయణ ఖేడ్ నియోజకవర్గం కృతజ్ఞతలు తెలుపుతూ బార్డర్ చెక్పోస్టులో ఐదు సంవత్సరాలు నిధులు నిర్వహించా నని ఆ తర్వాత జహీరాబాద్ యూనిట్ ఆఫీస్ కు బదిలీ పై వచ్చానని ఇక్కడున్న నియోజకవర్గ ప్రజలతో కార్యాలయా నికి వచ్చిన వారితో ఎంతగానో ప్రేమతో ముచ్చట్లు పలకరిస్తూ వచ్చినవారితో రహదారి భద్రతలను ప్రతి వారికి సీటు బెల్టు ధరించాలి ఎలిమెంట్ ధరించాలి బైక్ పై స్పీడ్ గా వెళ్లకూడదని ఇంత గానో ప్రేమతో ముచ్చటగా చెప్పేవారు అని నియోజకవర్గం తెలిపారు, రవాణా శాఖ అధికారి జయప్రకాశ్ రెడ్డికి శాలువాతో పూలమాలతో సత్కరించి వీడుకోలు పలికారు ఈ సన్మాన కార్యక్రమంలోకానిస్టేబుల్ ముత్యాలు, హోంగార్డ్, జి సంతోష్ కుమార్, చింతల్ గట్టు రవి, దావూద్, నరేష్, సుమన్, మహేష్ అక్రమ్, ఆంజనేయులు, విజయ్ కుమార్, (అలియాస్ లడ్డు) నాయక్ చిచ్చా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఉత్సవాలకు ముస్తాబైన దేవాలయం

* విగ్రహ ప్రతిష్ఠోత్సవాలకు ముస్తాబైన అనాజీపూర్ పెద్దమ్మ ఆలయం
* అనాజిపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ దేవాలయ ఆలయం నిర్మాణం
* రేపటి నుంచి ఐదు రోజులపాటు ఉత్సవాలు
* గ్రామస్తులు బంధువులు తో పాటు గ్రామంలో ఆధ్యాత్మిక శుభ



**రాయపోల్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** రాయపోల్ మండలంలోని అనాజిపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ దేవాలయాన్ని సుందరంగా విగ్రహాలను నిర్మించారు.నూతన విగ్రహ ప్రతిష్ఠోత్సవాలకు ముస్తాబైంది. కాగా ఈనెల 19 నుంచి 23వ తేది వరకు ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్నీ ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆలయాన్ని రంగురంగులతో పాటు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. చెరువుకట్టపై దారి పొడవున విద్యుత్ దీపాలను అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా 19 సోమవారం సాయంత్రం 5 గంటలకు గణపతి పూజ. గ్రామ దేవతలకు పూజలు.20న మంగళవారం ఉదయం గణపతి పూజ. పుణ్యవచనం. పంచగవ్యమళనం. దీక్షాధారణ. యాగశాల ప్రవేశణ. స్థాపన. అఖండ దీప స్థాపన. అంకురార్పణం. గణపతి పూజ నవగ్రహ వాస్తు యోగిని. ప్రధాన కళాశాస్థపన. అగ్ని ప్రతిష్ట. మంగళ హారతులు. తీర్థ తీర్థ ప్రసాదన్న వితరణ తదిత కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ వివరాలు తెలిపారు. అదే రోజు సాయంత్రం స్థాపిక దేవతార్చన మూల మంత్ర జపములు. స్థాపిత దేవత.హవనం తదితర పూజా కార్యక్రమాలు ఉంటే అని తెలిపారు.21న బుధవారం గణపతి స్థాపితం. దేవతార్చన మూల మంత్ర ములు. శ్రీదేవి. రష్మీ మాల. శ్రీ నవదుర్గ మహా విద్య మహా విద్య మంత్రమాల పారాయణాలు. మహాశక్తి పారాయణ పూర్వక. మహాబలాభిషేకం. సప్త ధన్య దివాసం. పారాయణ పూర్వీక మహాభిషేకం జరుగుతుందన్నారు. సాయంత్రం ఐదు గంటలకు. దేవత స్థాపిత ప్రేదేశ కాల పూజ. ఆహ్వానం. పారాయణ మహా పూజ. యంత్ర విగ్రహాలకు భక్తులకు మంగళహారతి తీర్థప్రసాద్ గారు ఉంటాయన్నారు.22న గురువారం ఉదయం స్థాపిత దేవతార్చన. ఆదివాస అవంగణం. ఏకశిల కళాశాప్నం. సంపాదరియ గ్రహణం. ఉదయం 10:38 కు యంత్ర స్థాపన. శ్రీ మూర్తి ప్రతిష్టాపన. ప్రాణ ప్రతిష్ట కళ్యాస మహా చండి హపనం. అదే రోజు సాయంత్రం అదే రోజు సాయంత్రం పెద్దమ్మ దేవతకు బోనాల ఊరేగింపు. బోనాల అనంతరం కళాకారులచే. పెద్దమ్మ పెద్దిరాజుల చరిత్ర చెప్పడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.23న శుక్రవారం ఉదయం గణపతి పూజ. పెద్దమ్మ వారికి విశేష మహా పూజ.ఉదయం పది గంటలకు శ్రీశ్రీశ్రీ పెద్ద రాజుల పెద్దమ్మల కళ్యాణ మహోత్సవం జరుగుతుందని. అనంతరం హారతి తీర్థ ప్రసాదాలు. తదితర కార్యక్రమాలు ఉంటాయని అనాజిపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. దేవాలయం వద్ద అన్ని భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీఈఓ




**అల్లాదుర్గం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం మెదక్ సీఈవో ఎల్లయ్య ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశించారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఈజీఎస్ సంబంధించిన పనులు ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ రంగాచారి, ఎంపీడీవో శంకర్, ఏపీవో సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ సజాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపండి

* నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**పెద్ద శంకరంపేట్, ప్రజాజ్యోతి:** మెదక్ జిల్లాలో ఉన్న పెద్ద శంకరంపేట మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో నూతన జిల్లాలు ఏర్పడ్డాక పెద్ద శంకరంపేట మండలం మెదక్ జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మిగతా మండలాలు సంగారెడ్డి జిల్లాలో ఉన్నాయని పెద్ద శంకరంపేట మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## శ్రీ రాముని జీవితం మానవాళికి ఆదర్శం

* ఎంపీపీ జంగం శ్రీనివాస్



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** పితృ వాక్య పరిపాలకుడు శ్రీ రామ చంద్ర భగవానుడి జీవితం రాజుగా ప్రజలను పరిపాలించిన విధానం ప్రతి వ్యక్తికి ఆదర్శప్రాయమని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు.. శనివారం శంకరంపేట కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిరంలో శ్రీరామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ నిర్వహించిన కార్యకర్తలు ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ గత 50 రోజుల నుండి అయోధ్య బాల రాముని విగ్రహాల ప్రాణ ప్రతిష్ట వరకు జట్టుగా ఏర్పడి శ్రీరామ భక్తులంతా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో గడపగడపకు శ్రీరామ అక్షంతల కార్యక్రమం విజయ వంతంగా వితరణ చేశారని జనవరి 22 నాడు పెద్ద శంకరంపేట కేంద్రంలోని రామాలయం వద్ద మండలం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రామనామ స్మరణతో భారీ స్క్రీన్ లను ఏర్పాటు చేసుకొని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించారని అన్నారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ట్రస్టు సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.. అనంతరం శ్రీ రామతీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట రామాలయ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజును ను శాలువాతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, రామాలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, కందుకూరి రవి, సుభాష్ గౌడ్, వీరప్ప జైహింద్ రెడ్డి, ఎర్ర శ్రీహరి, సీతారామ రావు దేశ్పాండే, అన్నారం మురళి, శ్రవణ్, సర్వేష్, సతీష్, రవి వర్మ, దశవంత్, వడిచెర్ల మల్లేశం, జీన్న సాయిరాం, పని కుమార్, మల్లేశం, సంతోష్, శైలేష్, ప్రవీణ్ వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు సంఘటితంగా ఉండాలి

* ప్రజాపాలనలో కృషి అభినందనీయం
* టీఎన్జీవో తీర్మానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా
* ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలి
* టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్
* మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి
* టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్




**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఉద్యోగులు సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం స్థానిక టీఎన్జీవో భవన్లో జిల్లా సంఘం అధ్యక్షులు దొంత నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ఉద్యోగుల చేయూతతోనే జిల్లా అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతుందన్నారు. ఇటీవలజరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఓటింగ్ శాతం నమోదులో రాష్ట్రంలో మెదక్ జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. అందుకు ఉద్యోగులే పనితీరుకు నిదర్శనమన్నారు. కొత్త ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో ఉద్యోగుల కృషి అభినందనీయమన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వసంక్షేమ పథకాలు అమల్లో భాగస్వామ్యం కావాలన్నారు. టీఎన్జీవో తీర్మానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. మునుముందు కూడా జిల్లా యంత్రాంగానికి సహకరించుకుంటూ జిల్లా అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. అనంతరం టీఎన్జీవో లు రూపొందించిన డైరీ మరియు కాలమానిని ఆవిష్కరించారు.

**ప్రజల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టీఎన్జీవో: టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్**

టీఎన్జీవోల సంఘం ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సంక్షేమమే కాకుండా ప్రజల ఆశయాల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టీఎన్జీవో అని టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్ అన్నారు. గతంలో ప్రజాప్రతినిధులు జిల్లా యంత్రాంగం పై అవమానపరిచే విధంగా మాట్లాడితే టీఎన్జీవో సంఘం పోరాడి ముఖ్యమంత్రి వద్ద క్షమాపణ చెప్పించిన సంఘటనను గుర్తు చేశారు.

**మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి: టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్**

ఉద్యోగుల నిరుద్యోగుల విద్యార్థుల, జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు మెదక్ జిల్లాను రాజన్న జోన్ నుండి తీసి చార్మినార్ జోన్ లో కలపాలని టిఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులు విద్యార్థులు ప్రభుత్వ నియామకాలలో మిగతా జిల్లాలతో కలిసి పోటీ పడలేమని చార్మినార్ జోన్ లో ఉన్న హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలలోని విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగం కంటే ప్రైవేటు ఉద్యోగంలో మక్కువ చూపుతారని తద్వారా తమకు ఉద్యోగాలు వస్తాయని విద్యా రంగంలో వెనుకబడిన మెదక్ జిల్లాను రాజన్న జోన్లో కలపడం తగదని అన్నారు.

**ఆమోదం పొందిన తీర్మానాలు**

1. మెదక్ జిల్లాను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్ కు మార్చాలి.2. నీటిపారుదల శాఖ సర్కిల్ కార్యాలయాన్ని ఈ ఎన్ సీ ఇరిగేషన్ గజ్వేల్ యూనిట్ నుండి సి ఈ ఇరిగేషన్ సంగారెడ్డి యూనిట్కు అటాచ్ చేయాలి.3. గత సంవత్సరం జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు తరలి వెళ్లిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ కార్యాలయాన్ని తిరిగి వెనక్కు తీసుకురావాలని జిల్లాకు సంబంధించి ప్రధాన మూడు తీర్మానాలు.రాష్ట్రానికి సంబంధించి,4. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలి.5. 317 జీవో ప్రకారం సుదూర ప్రాంతానికి బదిలీ అయిన ఉద్యోగులను న్యాయం చేయాలి. 6. పెండింగ్ బిల్లులు, కరువు భత్యం ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలి.
7. ఆదాయపు పన్ను పరిమితి 10 లక్షలకు పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని రాష్ట్రానికి సంబంధించిన నాలుగు మొత్తం ఏడు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికే రాజ్ కుమార్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, పూర్వపు మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నూతన మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్యామ్ రావు, సిడిపిఓ స్వరూప, ఏ బి సి డబ్ల్యూ ఓ నాగరాజు గౌడ్, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఫణి రాజ్, ఫజలుద్దీన్, ఎం కె టి అర్షద్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు, చిరంజీవచార్యులు, శివాజీ, కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, ఆఫీస్ సెక్రటరీ సలీం, కార్యవర్గ సభ్యులు శ్రీదేవి మరియా, మెదక్ నర్సాపూర్ రామయంపేట్ చేగుంట అల్లాదుర్ ఏడుపాయల వనదుర్గ అధ్యక్ష కార్యదర్శులు రామా గౌడ్, శ్రీకాంత్, శేషాచారి, రాకేష్, ప్రభాకర్, నిఖిల్ శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ధర్మాచందర్, సందీప్ ప్రశాంత్ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నగేష్, సంతోష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు హర్షద్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ కార్యదర్శి శ్రీనివాస్, కోపరేటివ్ ఫోరం కార్యదర్శి సంగమేశ్వర్, వెటర్నరీ ఫోరం కార్యదర్శి సలావుద్దీన్, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, గ్రంథాలయ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు శంకర్, గణేష్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ధ్యానం వల్ల జ్ఞాపకశక్తి

పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయ రెడ్డి,ప్రచారకర్త నవీన్,

ధారూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)

విద్యార్థులు ప్రతి రోజూ 15 నిమిషాలు ధ్యానం చేసి జ్ఞాపక శక్తిని పెంచుకోవాలని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయ రెడ్డి ద్యాన ప్రచారకర్త నవీన్ అన్నారు.ధ్యానం వల్లఏకాగ్రత,





ఆత్మస్థైర్యము,బుద్ధి కుశలత పెరుగుతాయని వారు అన్నారు.శనివారం నాడు మండల పరిధిలోని మోమిన్ కలాన్,మోమిన్ కుర్దు,అంతారం,నాగారం గ్రామాల్లో పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ధ్యానం పై అవగాహన కల్పించారు.విద్యార్థి దశలో ధ్యానం చేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి భవిష్యత్తులో వ్యాధులు రావని వారు అన్నారు.ఇటీవలి కాలంలో యుక్త వయసులోనే గుండె జబ్బుల బారిన పడడం చూస్తున్నామని వారు అన్నారు.భవిష్యత్తులో వ్యాధులు రాకుండా ధ్యానం కాపాడుతుందని వారు అన్నారు.ధ్యానం ప్రతి మనిషికి ఒక దివ్య ఔషధం లాంటిదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి,, గుండంశైలజ,,శోభిత,యస్.శ్రీనివాస్ ఎల్.శ్రీనివాస్,వేణు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ లో ఘనంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు

ధారూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)

తెలంగాణ జాతిపిత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి 70వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగానిర్వహించారు. కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని





అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ సాధించిన చరిత్రకారుడు కేసీఆర్ అని గుర్తు చేసుకోవడం జరిగింది.తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసి భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నంబర్ 1 స్థానంలో నిలపడం జరిగిందని ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించిన ఘనత కేసిఆర్ గారిది అన్ని అన్నారు.భగవంతుడు కేసీఆర్ గారికి నిండు నూరేళ్లు ఆయుషు ఇచ్చి వారికి వారి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరడం జరిగింది.అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అంజయ్య,స్థానిక మాజీ సర్పంచ్ చంద్రమౌళి,మండల యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి,టౌన్ అధ్యక్షుడు యాత్ర గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, చిన్నయ్య గౌడ్,అల్లాపూర్ పార్టీ అధ్యక్షులుయాదగిరి,మహేష్, శశాంక్,గిరి,జాంగిర్,పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పదవికే వన్నె తెచ్చాడు

- బదిలీపై వెళ్లిన సుదర్శన్ రెడ్డికి ఘన సన్మానం
- బాధ్యతలు చేపట్టిన నూతన ఎంపీడీవో విశ్వ ప్రసాద్

తాండూర్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :

ఎంపీటీవో పదవికే వన్నె తెచ్చారని బదిలీపై వెళ్లిన తాండూర్ ఎంపీడీవో సుదర్శన్ రెడ్డికి శనివారం రోజు వీడుకోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎల్మకన్న పిఏసిఎస్ చైర్మన్ రవి గౌడ్, తాండూర్ మండల వైస్ ఎంపీపీ స్వరూప రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు మండలంలోని అన్ని గ్రామాలను పర్యటించి అధికారులు,ప్రజా ప్రతినిధులకు అత్యంత సన్నిహితంగా ఉంటూ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అడుగులు వేసిన అధికారిగా ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి కొనసాగారని గుర్తు చేశారు. కిందిస్థాయి అధికారులను సైతం వారి పనిని వారి విధిని గుర్తించి విధంగా తీర్చి దిద్దిన అధికారి అని కొనియాడారు. అనంతరం మాజీ సర్పంచ్లు ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. అదేవిదంగా బదిలీపై తాండూర్ ఎంపీడీవో గా వచ్చిన విశ్వప్రసాద్ ను మాజీ సర్పంచ్లు సన్మానించి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, ఎంపీఓ రతన్ సింగ్ , పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డి, ఆర్ఐలు రాజీరెడ్డి బాలరాజ్, మాజీ సర్పంచులు రాజప్ప గౌడ్ నాగప్ప, పద్మమ్మ, ఎంపిటిసిలు రాజ్ కుమార్ శాంతయ్య, శివకుమార్, కోఆప్షన్ సభ్యుడు శంషోదీన్ నాయకులు వెంకటరామిరెడ్డి, రామలింగారెడ్డి తదితరులు ఉన్నారు.



# వికారాబాద్ జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి పై అవిశ్వాసం

- పదవి వ్యామోహంతో కాంగ్రెసులో చేరడం ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు
- పట్నం ఫ్యామిలీతో జిల్లా అభివృద్ధిలో వెనుకబడింది
- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి( ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీతా రెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టెందుకు శనివారం భారాస జెడ్పిటిసిలు జిల్లా ఆధనపు కలెక్టర్ లింగ్యానాయక్ ను కలిసి తీర్మాన పత్రాన్ని అందించారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన జెడ్పి చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మెజారిటీ సభ్యులున్నా బిఆర్ఎస్ జెడ్పిటిసిలు 12 మంది సంతకాలతో లింగ్యా నాయక్ ముందు హాజరై తీర్మానం పత్రాన్ని అందించారు. జిల్లాలో 18 మంది జడ్పిటిసిలు ఉండగా 14 మంది సభ్యులు బిఆర్ఎస్ ఉండగా చైర్మన్ తో పాటు నలుగురు కాంగ్రెస్ జెడ్పిటిసిలు ఉన్నారు. కాగా 14 మంది సభ్యులు ఉన్న బిఆర్ఎస్ జడ్పీటీసీలలో 12 మంది జడ్పిటిసిలు హాజరై తీర్మాన పత్రం అందించారు, బొమ్మరాసిపేట జడ్పిటిసి అరుణ దేశాయ్, భర్త మాత్రం బిఆర్ఎస్ జెడ్పిటిసి లకు మద్దతుగా కలెక్టరేట్ కు వచ్చారు. ఈ సందర్భంగా జెడ్పి వైస్ చైర్మన్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ 2014 ముందు టిడిపి నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరి పదవులు అనుభవించిన తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి చేరడం వారికి పదవి వ్యామోహం తప్ప జిల్లా అభివృద్ధి పట్టడం లేదన్నారు. టిఆర్ఎస్ కండవాతో గెలిచిన సునీతా రెడ్డి తన పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలన్నారు. పట్నం ఫ్యామిలీతో ఈ ప్రాంతానికి నష్టమే జరిగింది తప్పా లాభం చేకూరింది లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఏనాడు లేనటువంటి మహేందర్ రెడ్డిని పార్టీ మారి ఉద్యమ పార్టీలోకి వస్తే తాండూర్ టికెట్ ఇప్పించి గెలిపించుకున్నామన్నారు. కేవలం పదవి వ్యామోహంతో ఆదరించిన పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరటం ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. కచ్చితంగా అవిశ్వాసం పెట్టి సునితా మహేందర్ రెడ్డిని గద్దె దించుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు నమ్మ లేక పోతున్నారని ఇచ్చిన




హామీలు అమలు చేయక పోవడమే కారణమన్నారు. అవిశ్వాసం ఇచ్చిన వారిలో దోమ జెడ్పిటిసి నాగిరెడ్డి, దౌల్తాబాద్ జెడ్పిటిసి మైపాల్ , మోమిన్ పేట జెడ్పిటిసి విజయకుమార్, పూడూరు జెడ్పిటిసి మేఘమాల, దారూర్ జెడ్పిటిసి సుజాత, నవాబుపేట జెడ్పిటిసి కాలే జయమ్మ,, కోడంగల్ జడ్పిటిసి నాగరాణి, పరిగి జెడ్పిటిసి హరిప్రియ, తాండూర్ జెడ్పిటిసి గౌడి మంజుల, వికారాబాద్ జెడ్పిటిసి ప్రమోదిని, మర్పల్లి జడ్పిటిసి మధుకర్, కుల్కచర్ల జెడ్పిటిసి కే రామ్ దాస్ లు ఉన్నారు.

# హరితహారం అగ్నికి అహుతి

- అధికారుల పర్యవేక్షణేది..! - ఎదిగిన మొక్కలకు రక్షణ కరువు !
- రోడ్డుకు ఇరువైపుల ఎపుగా పెరిగిన మొక్కలు

తాండూరు ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోయింది. హరిహారం భాగంగా గ్రామాల్లో రోడ్లకి ఇరువైపులా ఉద్యమంలా నాటిన మొక్కలు



అగ్నికి ఆహుతి అయిపోతున్నాయి. తాజాగా తాండూర్ మండలం సంకిరెడ్డి పల్లి గ్రామం నుంచి జిన్గుర్తి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో నాలుగేళ్ళ క్రితం నాటిన మొక్కలు కాలీ పూర్తయిపోతున్నాయి. ఎపుగా పెరిగిన మొక్కలకు రక్షణ లేకుండా పోయింది . నాటినప్పటికీ కొందరు రైతులు, బాటసారులకు నీడనిచ్చే స్థాయికి వచ్చినప్పటికీ కొందరు రైతులు పంట చేల్లో ఎండిపోయిన గడ్డి పంట పెగ్గులు తగలబెట్టడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోవడంలో విఫలమైనట్లు కనిపిస్తుంది. గ్రామాలలో ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన ఉండడంతో తాజా మాజీ సర్పంచులు ఈనాలపాటు కంటికి రెప్పల కాబడిన మొక్కలు కాపాడేందుకు అటువైపుగా చూసే అవకాశాలు కనిపించడం లేదు. ఎదిగిన మొక్కలు ఖాళీ బూడిదపడంతో ప్రజాధనం వృథా అవుతోంది. మొక్కల చుట్టూ ముళ్లకంపలు, గడ్డి తొలగించకపోవడంతో రైతులు పొలాల్లోని చెత్తాచెదారం, ముళ్ల



కంపలు తగులబెట్టే క్రమంలో, పాదచారులు వేసే నిప్పులకు మంటలు చెలరేగి మొక్కలు దగ్ధమవుతున్నాయి. మొక్కల చుట్టూ చెత్తాచెదారం ఉండడంతోనే ఇలా జరుగుతుందని పలువురు చెప్తున్నారు.

ఇలాంటి ఘటనలు అక్కడక్కడ తరచుగా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే హరితహారంలో నాటిన మొక్కలకు నీళ్లు అందించడం కోసం ప్రతి ఏటా ప్రభుత్వం ద్వారా నిధులు సైతం వస్తుంటాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ అటువైపు చూడలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిగిలిన మొక్కలకైనా రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలితో వంధ్యత్వానికి చెక్

ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ విజయలక్ష్మి

కాబోయే తల్లులకు, ఐవీఎఫ్ శిశువులకు సత్కారం

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి):

ఆరోగ్యకరమైన జీవనశైలితో వంధ్యత్వానికి చెక్ పెట్టవచ్చని ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ %డ% ఫెర్టిలిటీ స్పెషలిస్ట్




డాక్టర్ డీ విజయలక్ష్మి తెలిపారు. కర్నూలులోని ఒయాసిస్ ఫెర్టిలిటీలో రెండో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాబోయే తల్లులను, ఐవీఎఫ్ శిశువులను సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో వంధ్యత్వం అధికమైందన్నారు.ఆలస్యమైన మాతృత్వం, స్థూలకాయం,అనారోగ్యకర జీవనశైలి,హార్మోన్ల అసమతుల్యత, పర్యావరణ కారణాలతో భారతదేశంలో వంధ్యత్వం పెరుగుతోందన్నారు.వయస్సుతో పాటు సంతానోత్పత్తి తగ్గుతుందనే వాస్తవం తెలియక చాలామంది వైద్యులను సంప్రదించడం లేదన్నారు.ఆధునిక చికిత్సలతో వంధ్యత్వాన్ని అధిగమించవచ్చన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కేంద్రం అన్ని అధునాతన సాంకేతికతలను కలిగి ఉందన్నారు. సీఏపీఏ ఐవీఎం (కెపాసిటేషన్ ఇన్ విట్రో మెచ్యూరేషన్) నైపుణ్యం ఈ కేంద్రం సొంతమన్నారు.అతి తక్కువ ఇంజెక్షన్లతో సురక్షితమైన అధునాతన సంతానోత్పత్తి చికిత్సా విధానం కలదన్నారు. ముఖ్యంగా క్యాన్సర్, పీసీవోఎస్ తో బాధపడుతున్న మహిళలకు ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. భారతదేశపు మొట్టమొదటి సీఏపీఏ ఐవీఎం బేబీ గత సంవత్సరం వరంగల్‌లోని ఒయాసిస్ ఫెర్టిలిటీలో జన్మించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సీఏపీఏ ఐవీఎం గర్భం కర్నూల్‌లోని ఒయాసిస్ ఫెర్టిలిటీలో జరిగిందన్నారు.ఆ మహిళ గర్భం దాల్చి ఐదో నెలలో ఉందన్నారు.ఈ సందర్భంగా సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్న తల్లిదండ్రులందరికీ అభినందనలు తెలిపారు. ప్రతి పది జంటల్లో ఒక జంట ఈ సమస్య వేదిస్తుందన్నారు.వంధ్యత్వానికి ప్రధానంగా ఒత్తిడి, ఊబకాయం, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, తగినంత నిద్ర లేకపోవడం, మద్యపానం, సిగరెట్ తాగడం,ఇతర సమస్యలు కారణమన్నారు. 2009లో ప్రారంభమైనప్పటి నుంచి ఒయాసిస్ అంతర్జాతీయ అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన వంధ్యత్వ నిపుణుల బృందం నేతృత్వంలోని దాని అధిక-నాణ్యత సేవల ద్వారా అధిక విజయ రేట్లతో అద్భుతమైన ఖ్యాతిని పొందింది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక,జార□ండ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలలో 30 పైగా కేంద్రాలతో విస్తరించింది.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

చేవెళ్ల ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



తెలంగాణ కల సాకార సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...ఉద్యమ నేత సంక్షేమ ప్రదాత తెలంగాణ ప్రజల గుండెచప్పుడు కెసిఆర్ అని అన్నారు.కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు భగవంతుడు ఆయనకు శక్తిని సమకూర్చాలన్నారు. కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు



ప్రజల్లో ఉన్నాయన్నారు. తన ప్రాణం పణంగా పెట్టి తెలంగాణ రాష్టం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మంగలి బాల్ రాజ్, టిఆర్ఎస్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల మండల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, దేవరాంపల్లి మాజీ సర్పంచ్ నరహరి రెడ్డి, రావుల పల్లి మాజీ సర్పంచ్ కేసరం శ్రీనివాస్, ఘనపురం మాజీ సర్పంచ్ తిప్పని రాంరెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ గని, విగ్నేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బూర్ల మహేష్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, శేరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాములు, ఎంపీటీసీ సత్యనారాయణ చారి, మద్దెల జంగయ్య, మద్దెల చింటు, శివ కుమార్, రాజు, మహేందర్,పోషయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాలి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):

సిరి లింగంపల్లి నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు నిధులు



మంజూరు చేయాలని, అదేవిధంగా కబ్జాలకు గురి అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ వినతిపత్రం అందించారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి.దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని,సంబంధిత అధికారులకు చేపట్టే అభివృద్ధి పనులపై పక్క ప్రణాళికలు సిద్ధం చేసే విధంగా ఆదేశించాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడే విధంగా తగు చర్యలు చేపట్టాలని శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

చేవెళ్ల ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ కల సాకార సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...ఉద్యమ నేత సంక్షేమ ప్రదాత తెలంగాణ ప్రజల గుండెచప్పుడు కెసిఆర్ అని అన్నారు.కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు భగవంతుడు ఆయనకు శక్తిని సమకూర్చాలన్నారు. కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. తన ప్రాణం పణంగా పెట్టి తెలంగాణ రాష్టం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మంగలి బాల్ రాజ్, టిఆర్ఎస్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల మండల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, దేవరాంపల్లి మాజీ సర్పంచ్ నరహరి రెడ్డి, రావుల పల్లి మాజీ సర్పంచ్ కేసరం శ్రీనివాస్, ఘనపురం మాజీ సర్పంచ్ తిప్పని రాంరెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ గని, విగ్నేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బూర్ల మహేష్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, శేరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాములు, ఎంపీటీసీ సత్యనారాయణ చారి, మద్దెల జంగయ్య, మద్దెల చింటు, శివ కుమార్, రాజు, మహేందర్,పోషయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు గా జీవించడం గొప్ప

సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి )

సీపీఐ సభ్యత్వ పునరుద్ధరణ సమావేశం నేడు షాపూర్ నగర్ హమాలి అడ్డ వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి



యూనియన్ కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్,సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూర్జువా పార్టీలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల మధ్య వస్తాయని, ఆయా పార్టీల నాయకులు ఇన్సూరెన్స్ పేరు చెప్పి సభ్యత్వం చెపిస్తాయని కానీ సీపీఐ పార్టీ మాత్రం ఎలాంటి ఆశలు చూపకుండా కచ్చితంగా లేవి కట్టితేనే సభ్యత్వం ఇస్తుందని అలాంటి నియమ నిబద్ధత కలిగి సభ్యత్వం తీసుకోవడం చాలా గొప్ప అని అలాంటి పార్టీ కార్యకర్తలుగా కొనసాగడం గర్వ పడాల్సిన విషయమని అన్నారు. ఎన్నికల్లో బీజేపీ మతం దేవుడు పేరు తప్ప నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని కానీ,ప్రజలకు భారమవుతున్న టాక్స్ ను తగ్గిస్తామని కానీ,ఉద్యోగం కల్పిస్తామని కానీ చెప్పకుండా కేవలం రాముడు,మతం పేరిట రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాముడి గుడి కట్టామని గొప్పలు చెపుతున్న మోడీ మీడియా అది బాబ్రీ మస్జీద్ కూల్చిన 3 కిలోమీటర్ల పక్కన కట్టి ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తీసివేసి సనాతన ధర్మం పేరిట ప్రజలను బానిసలుగా చూసే ప్రమాదం పొంచి ఉందని కావున వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టడానికి సీపీఐ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాము,శాఖ సభ్యులు జార్జ్,సుంకిరెడ్డి, నర్సింహారెడ్డి, కనకయ్య,శ్రీనివాస్,గురప్ప, కరుణాకర్, శేఖర్, సత్తిరెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీలో కుల గణన తీర్మానం
# ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయం

– కులగణనతో బీసీలకు సామాజిక న్యాయం

– బీసీ సెల్ అధ్యక్షుడు గండి నారాయణ



**రుద్రంగి ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** అసెంబ్లీలో కుల గణన తీర్మానం ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని రుద్రంగి మండల బీసీ సెల్ అధ్యక్షుడు గండి నారాయణ అన్నారు.శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన నేపథ్యంలో రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు..వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన తరగతులను గుర్తించడానికి, వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి కులం అనేది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.జనాభా దమాషాలో రిజర్వేషన్లు పెంచడానికి వెనుకబడిన తరగతుల సమకాలిన అంశాల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.. రాష్ట్ర ప్రజలందరి స్థితిగతులపై ఇంటింటి సర్వే నిర్వహించడం వల్ల అన్ని వర్గాల వారికి సమన్యాయం కలుగుతుందన్నారు..రాష్ట్ర బడ్జెట్లో కుల గణన కోసం 150 కోట్లు కేటాయించారని అన్నారు.కుల గణన సర్వే ద్వారా బీసీలు రాజకీయంగా సామాజికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి చేలకల తిరుపతి, రుద్రంగి మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్,మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మహేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి,నాయకులు తర్రె లింగం, ధర్నా మల్లేశం,పల్లి గంగాధర్,గండి అశోక్,దయ్యాల సునీల్,పడాల శ్రీనివాస్ ,ఇప్పనరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ
## సారంగాపూర్ ప్యాక్స్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

– ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**బీరుపూర్ (సారంగాపూర్), ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి తన నివాసంలో సారంగాపూర్ పాక్స్ చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి మరియు లక్ష్మీదేవిపల్లి ఎంపిటీసీ ఏలేటి మమత లచ్చక్కపేట గౌడ సంఘం కార్యవర్గంతో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ లో చేరిన వారికి హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నానని అన్నారు. సారంగాపూర్ ను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కొండ్ర మల్లరెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. సారంగాపూర్ బీరుపూర్ మండలాలకు సాగు నీరు త్రాగునీరు సమకుర్చుతామని హామీ ఇచ్చారు. నిరుపేద వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేశామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాబోయే కాలంలో 2 లక్షల రుణమాఫీ చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. ఇప్పటికే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 సిలిండర్ గ్యాస్ ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు చేసేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని జీవన్ రెడ్డి తెలిపారు.

# నాణ్యతతో కూడిన విద్యను అందించాలి

– విద్యార్థులు పాఠశాలకు విధిగా హాజరయ్యేలా తల్లిదండ్రులు కృషి చేయాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సుల్తానాబాద్,ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యా బోధన అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అనంతరం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నామని అన్నారు. పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నాణ్యతతో కూడిన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం భవిష్యత్తులో మంచి స్థానానికి చేరుకునేందుకు పాఠశాలలోని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సైతం కృషి చేయాలని, విద్యార్థులు నిత్యం పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని, పాఠశాలల్లో విద్యార్థులకు నేర్పే అంశాలను ఇంటివద్ద పునరావృతం చేసేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సైతం విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన అనుభవం,నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని తెలిపారు. తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా ఉన్నతమైన విధానాల ద్వారా విద్య బోధన చేస్తున్నామని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు సాధన దిశగా కృషి చేస్తున్నామని, ప్రతినెల పెరెంట్, టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నా మని, ఇందులో తల్లిదండ్రులు తమ ఫీడ్ బ్యాక్ తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి విద్య అందించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం క్రింద జిల్లా అధికారులంతా ప్రతివారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి భోజన నాణ్యత పరిశీలిస్తున్నారని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్య అందిస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్చి తల్లిదండ్రులు తమ డబ్బు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు



**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉద్యమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు. విద్య వైద్యం వ్యవసాయం అనేక రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, గట్టు సతీష్, దుమాల రాజ్ కుమార్, కౌన్సిలర్స్ బొడ్ల రాజు, చుక్క నవీన్, బాలే శంకర్, శ్రీరామ్ బిక్షపతి, అసిఫ్ ఖాన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మక్క జగిత్యాల జిల్లా పొలాస గ్రామ బిడ్డ

– ఈ నెల 21 నుంచి 24 వరకు మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర




**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో పేరు గాంచిన మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర ఈనెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్మావహించనున్నట్లు పూజారులు ప్రకటించారు. అడవి తల్లులను దర్శించుకుంటే చాలు..అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం. – సమ్మక్క జగిత్యాల జిల్లా పోలాస వాసియే.. సమ్మక్క సారలమ్మ కు సంబంధించిన జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామస్తుల్లో వయోవృద్ధుల కథనం ఇలా ఉందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు. ప్రస్తుత జగిత్యాలజిల్లా, జగిత్యాల రూరల్ మండలం లోని పోలాస అప్పటి పొలవాస ను 12వ శతాబ్దంలో గిరిజన దొర మేడరాజు పాలించాడు. (ఈ గ్రామంలో సమ్మక్క-సారలమ్మ ల గుడి ప్రాచీన కాలం నుంచి ఉంది)ఆ రాజు వేటకు వెళ్లినప్పుడు అక్కడ పులుల సంరక్షణలో దివ్యకాంతులతో ఉన్న పసి పాపను చూసి గ్రామానికి తీసుకు వచ్చి సమ్మక్క అని పేరు పెట్టారు.ఆ పసిపాప గ్రామంలో అడుగుపెట్టినప్పటి నుంచి అన్ని శుభాలే జరిగాయి.యుక్త వయసు వచ్చిన సమ్మక్కను మేడారం పాలించే పగిడిద్ద రాజు తో వివాహం జరిగింది.పగిడిద్ద రాజు మేడ రాజుకు మేనల్లుడు.పగిడిద్దరాజు – సమ్మక్కలకు సారలమ్మ ,నాగులమ్మ కూతుర్లు.జంపన్న కుమారుడు గోవింద రాజులతో సారలమ్మ కు పెళ్ళి చేశారు.మేడారం ప్రాంతం గోదావరి నదికి దగ్గరగా ఉంటుంది.ఈ ప్రాంతంలో ఉన్న సారవంతమైన భూములను ఆక్రమించేందుకు కాకతీయ రాజు రుద్రదేవుడు మేడారం పై దండెత్తారు.మాఘ శుద్ధ పౌర్ణమి నాడు కాకతీయుల శక్తికి పగిడిద్ద రాజు,సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు వీరమరణం పొందారు. శత్రువుల చేతికి చిక్కి చావడం ఇష్టం లేని జంపన్న అక్కడికి సమీపంలోని సంపెంగ వాగు లోకి దూకి మరణించాడు.అప్పటి నుంచి ఈ వాగుని జంపన్న వాగుగా పిలుస్తున్నారు. భర్త,కొడుకు, అల్లుడు, కూతురు ల మరణ వార్త విన్న సమ్మక్క ఆందోళనకు లోను కాకుండా యుద్ధ భూమిలో వీరోచితంగా పోరాడింది.సమ్మక్క ధాటికి తట్టుకోలేక శత్రు వర్గంలో ఒకడు వెనుక నుంచి బల్లెంతో బలంగా పొడిచిండు.తన రక్తంతో తడిస్తే ఈ ప్రాంతమంతా కరువు కాటకాలతో నిండి పోతుందని ఉద్దేశ్యంతో తన గాయానికి కట్టుకట్టుకొని శత్రువులను హతమార్చుతూ మేడారం సమీపంలో ఉన్న చిలుకల గుట్ట వైపు పోతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైనది.గిరిజనులు సమ్మక్క కోసం అడవి అంతా గాలించగా నాగ వృక్షం నీడలో ఉన్న పాము పుట్ట దగ్గర పసుపు కుంకుమల భరిణ కన్పించింది.గిరిజనులు ఈ భరిణను సమ్మక్క గా భావించి తమ కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకుంటూ జాతరచేసు కుంటున్నారు.మేడారం జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేస్తారు..ఆ తరువాత సమ్మక్క సారలమ్మ మహా జాతరలో పాల్గొని పూజలు చేస్తారని హరి ఆశోక్ కుమార్ వివరించారు.రెండేళ్లకోసారి నాలుగు రోజుల పాటు ఈ మహా జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది.

## ఎస్పీ ఆర్ఎస్ ప్రవీణ్ బయోపిక్ సినిమా కుటుంబ సమేతంగా చూడండి

● బిఎస్పీ పార్టీ రాష్ట్ర మహిళ కన్వీనర్ ఆకినపల్లి శిరీష






**జమ్మికుంట, ఫిబ్రవరి17( ప్రజా జ్యోతి):** మాజీ ఎస్పీ ఆర్ఎస్ ప్రవీణ్ జీవిత చరిత్ర ఆధారంగా చిత్రీకరించిన చిత్రం ప్రవీణ్ ఐపీఎస్ ఇక ప్రజాసేవలో అనే బయోపిక్ సినిమా జమ్మికుంట పట్టణంలోని హరిహర థియేటర్ లో ఉదయం 11 గంటలకి చిత్రం రిలీజ్ అవుతుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ ఆకినపెల్లి శిరీష పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ ఎస్పీ గా ఆర్ఎస్ ప్రవీణ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో అడవి బాట పట్టిన చీకటి సూర్యలను జనజీవన స్రవంతిలో ఎలా కలిపారు, అడిషనల్ డీజీపీగా గురుకులాల కార్యదర్శిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థుల జీవితాలని ఎలా ఉన్నత శిఖరాలు చేరే విధంగా ఇలా తయారు చేశారు అనే అంశాలతో పాటు గత కొంత కాలంగా అంత పెద్ద ఉద్యోగాన్ని వదిలి ప్రజల మధ్యలో వచ్చి ప్రజాసేవ చేయాలని ఆలోచన ఏ విధంగా వచ్చింది అనే ఇవన్నీ ప్రశ్నలకి సమాధానం ప్రవీణ్ ఐపిఎస్ ఇక ప్రజాసేవలో అనే సినిమా లో అన్ని అంశాలు ఉంటాయి అన్నారు.. జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు ప్రవీణ్ కుమార్ దగ్గర విద్య నభ్యసించిన విద్యార్థులు, తన అభిమానులు కుటుంబ సమేతంగా వచ్చి ఈ బయోపిక్ ని చూడవలసిందిగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర మహిళ కన్వీనర్ ఆకినపల్లి శిరీష కోరారు..

# జాతీయ రెజ్లింగ్ పోటీల్లో విజేతగా నిలవాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి - 17:** ఫిబ్రవరి 28 నుంచి పంజాబ్ రాష్ట్రం పటియాలలో నిర్వహించే జాతీయస్థాయి జూనియర్స్ రెజ్లింగ్ పోటీలలో విజేతగా నిలవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేటకు చెందిన సాయి తేజ ఫిబ్రవరి 7, 8 తేదీలలో హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్– 20 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం వహించి, గ్రీకో రోమన్ 82 కేజీల విభాగంలో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి స్వర్ణ పతకాన్ని సాధించడం తో పాటు జాతీయస్థాయి జూనియర్స్ రెజ్లింగ్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సాయి తేజ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 28 నుండి పంజాబ్ రాష్ట్రంలోని పటియాలలో జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలో పాల్గొనే తెలంగాణ జట్టుకు పెద్దపల్లి జిల్లా రెజ్లర్ సాయి తేజ ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. రాష్ట్ర స్థాయిలో స్వర్ణ పతకాన్ని సాధించి పెద్దపల్లి కీర్తిని ఇనుమడింపజేసిన సాయి తేజను, ప్రోత్సహిస్తున్న పెద్దపల్లి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ రఫీ, ఎం.వంశీకృష్ణలను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో రెజ్లింగ్ క్రీడాభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని, సాయి తేజను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని క్రీడాకారులు రెజ్లింగ్ క్రీడలో మరింతగా రాణించాలని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కోశాధికారి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి ఎం.వంశీకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై సీసీఎస్ పోలీసుల దాడులు



**జగిత్యాల క్రైమ్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మనాల గ్రామ శివారులో అక్రమంగా గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలపై సీసీఎస్ పోలిసులు శనివారం దాడులు నిర్వహించారు. గుడుంబా స్థావరాలపై దాడి చేసి సారా బట్టీలు, సారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, 13 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. రహస్యంగా గుడుంబా స్థావరాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్లు, వారి సిబ్బంది తో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీ కోసం నిల్వ ఉంచిన ముడి పదార్థాలు, 13 లీటర్ల గుడుంబా, ఇతర సామాగ్రి స్వాధీనం చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. అక్కడ లభించిన నాటుసారా ముడిసరుకులు, డ్రమ్ములు వస్తువులన్నింటిని పూర్తిగా ధ్వంసం చేసి, తదుపరి విచారణ నిమిత్తం ధర్మపురి పోలీసులకు అప్పగించడం జరిగిందని వారు తెలిపారు.

## ఎస్ఐ అనిల్‌ను
## సన్మానించిన నాయకులు



**మెట్‌పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ ను శనివారం ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందచేశారు. ఈకార్యక్రమం లో యువజన సంఘాల సమితి మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, ఫిషర్ మెన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మగ్గిడి నంద కిషోర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్,దాసరి మోహన్,సొల్లు ముత్యం రెడ్డి,నల్లూరి సాగర్, కనుక దినేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కమిటీ
## చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం



**మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీ పట్నం మండలంలోని ఫకిర్ కోండపూర్ గ్రామంలో శనివారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చైర్మన్ సింగని మారుతి, వైస్ చైర్మన్ తుమ్మనపెల్లి రాజేష్ ల పదవీకాలం ముగియడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువ పులామాలలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులకు దరఖాస్తులు సమర్పించాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి , ఫిబ్రవరి -17:**మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో విశేష కృషి, ప్రతిభ కనబరిచిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందిస్తుందని, అర్హులైన వారు అవార్డుల కోసం ఫిబ్రవరి 20 లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, దరఖాస్తులను tgsrcw@gmail.com మెయిల్ ద్వారా గాని, హార్డ్ కాపీని హైదరాబాద్ లోని కమిషనరేట్ కార్యాలయంలో ఫిబ్రవరి 20 లోగా సమర్పించాలని, ఇతర వివరాలకు, జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 114 లో గల మహిళ, పిల్లల, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ కార్యాలయంలో లేదా 9440852495 సెల్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మల్టిమిల్లెట్ గ్రీన్ లడ్డూల పంపిణీ



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** మండలంలోని రహీంఖాన్ పేట అంగన్ వాడి కేంద్రంలో శనివారం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు (చిరుధాన్యాలతో) తయారు చేసిన మల్టీ మిల్లెట్ గ్రీన్ లడ్డూలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ పెద్దలింగాపూర్ సెక్టార్ సూపర్ వైజర్ సూర్యకళ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలలో రక్తహీనత నివారించడంతో పాటు చిన్నారుల్లో పోషకాహార లోపం నుంచి విముక్తులని చేయడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ దర్శనాల స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

చర్ల, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:
పశువులను, ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజువర్మ అక్రమార్కులను హెచ్చరించారు. శనివారం చర్ల పోలీస్ స్టేషన్లో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక రీచ్ లలోనే ఇసుకను సక్రమమైన మార్గంలో కొనుగోలు చేయాలని తెలిపారు. చర్ల మండలంలోని గోదావరి, తాలిపేరు నదులు పరివాహక ప్రాంతాలలో ఇష్టం వచ్చినట్లుగా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఆ వాహనాలను సీజ్ చేయటంతో పాటుగా




కేసులు నమోదు చేస్తామని తెలిపారు. చర్ల మండలానికి రాష్ట్రం నుండి పశువులను అక్రమంగా తీసుకువచ్చి ఇక్కడి నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు కొందరు వ్యాపారులు అక్రమంగా తరలిస్తున్నారని వారిపై బైండోవర్ కేసులు నమోదు అయ్యాయని అయినప్పటికీ వారు పద్ధతి మార్చుకోకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఈ అక్రమాలు మండల పరిధిలో ఎక్కడ జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సైలు టి వి ఆర్ సూరి, నర్సిరెడ్డిలు పాల్గొన్నారు.

## ఎస్ఐ మధుబాబు ను కలిసిన మాజీ సర్పంచ్ మర్రి తిరుపతి రావు

బోనకల్, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి: మండలానికి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మధుబాబును శనివారం ఆళ్లపాడు మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటంలో



మండల అభివృద్ధి కొరకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఎస్సైను కలిసిన వారిలో యేసుపోగు బాబు ఉన్నారు.

## అసైన్మెంట్ భూమిలో కోల్డ్ స్టోరేజ్ అదనపు గదుల నిర్మాణం

### న్యాయం చేయాలని విలేకరులకు ఏదుట బాధిత మహిళ నారాయణమ్మ

తల్లాడ, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన భద్రాద్రి కోల్డ్ స్టోరేజీని నిర్మించారు. గత రెండేళ్లుగా ఈ స్టోరేజ్ ని యజమాని చావా శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు. కోల్డ్ స్టోరేజ్ లో నిర్మించిన వర్కర్లు ఉండే అదనపు గదులు, విద్యుత్ ట్రాన్స్ఫారం తన భూమి సర్వే నంబర్ 68లో ఉన్నాయని అన్నారుగూడెం గ్రామానికి చెందిన బాధిత మహిళ తీగుళ్ల నారాయణమ్మ విలేకరులను ఆశ్రయించింది. ఈ విషయాన్ని గతంలో అనేకసార్లు తల్లాడ తహసిల్దార్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. అప్పుడు పరిశీలించిన తహసిల్దార్ గంట శ్రీలత రికార్డులను పరిశీలించి మెమో ఇచ్చి ఇంక్రూస్ మెంట్ నోటీస్ తయారు చేయాలని సిబ్బందికి అప్పగించారు. కానీ నేటికీ కూడా సిబ్బంది ఆ భూమిపై ఎటువంటి సర్వే చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆ కోల్డ్ స్టోరేజ్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని, తనకు న్యాయం చేయాలని సదరు బాధితులు వేడుకుంటున్నాడు. అంతేకాకుండా అట్టి భూమిని సర్వే నెంబర్ 66లో సుంకర వెంకయ్య పేరు



మీదగా ఆర్ఎస్ఆర్ లో బ్యాలెన్స్ ఉండగా అసైన్మెంట్ భూమిని పట్టా భూమిగా చూపెట్టి 66సర్వే నెంబర్ లో పట్టా చేయించుకున్నాడని ఆమె తెలిపాడు. దీన్ని సర్వే చేయించేందుకు వచ్చిన అధికారులను సదరు యజమాని చావా శ్రీనివాసరావు దౌర్జన్యంగా అడ్డుకున్నారని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు పరిశీలించి తనకు న్యాయం చేయాలని, లేని పక్షంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఆమె విలేకరులకు తెలిపారు.

## కారేపల్లిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు.

### హాజరైన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

కారేపల్లి,ఫిబ్రవరి17, ప్రజా జ్యోతి:
బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,అపర భగీరథులు,తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన మాజీహా సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్రావు పుట్టినరోజు వేడుకలు కారేపల్లిలో ఘనంగా జరిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా వైరా మాజీ శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్



హాజరయ్యారు. ముందుగా తెలంగాణతల్లి విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం కేక్ కట్ చేసి మాజీ సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రధాత, జాతిపిత, మాజీ సీఎం కేసీఆర్ 70వ వసంతంలోకి అడుగుతున్న సందర్భంగా యావత్ తెలంగాణ రాష్ట్రంలో వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. కేసీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ఆయన ఒక స్వప్నం, ఒక లక్ష్యం,ఒక సంకల్పం,ఒక వ్యూహం,ఒక పోరాటమని,చిన్న నాయకుడుగా ప్రారంభమై నేడు దేశరాజకీయాల్లో చర్చనీయాంశంగా మారారన్నారు. బీడు బారిన తెలంగాణలో సిరులు పండించిన మహాగనుడని,ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల,నాయకులు ముత్యాల సత్యనారాయణ, కృష్ణారెడ్డి,అజ్మీర వీరన్న,కో ఆప్షన్ ఎండి హనీఫ్,సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య,మాజీ సర్పంచ్లు మాలోత్ కిషోర్,బాణోత్ కుమార్,బాణోత్ పద్మ మోహన్, యువజన నాయకులు బాణోత్ కోటి,గుగులోత్ సురేష్,గ్రామశాఖ అధ్యక్షులు జాల సాంబ,బాణోత్ భాస్కర్,వాంకుడొాత్ సక్కు,అంగోత్ మత్రు,చెవుల చందు,ఆదేర్ల రాములు, మునీర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బిటిపిఎస్ లో యాష్ కాంట్రాక్టర్ల దందా.!

### అనుమతుల్లేని వాహనాల ద్వారా బూడిద సరఫరా అధికారుల అండదండలు పుష్కలం.?

మణుగూరు, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి
తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేస్తున్న భద్రాద్రి పవర్ ప్లాంట్ లో






చీకటి కోణాలు కొన్ని వెలుగులోకి వస్తున్నాయి. ప్లాంట్ నుండి సరఫరా చేస్తున్న బూడిదంత బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ కొందరు దళారులు జేబులో నింపుకుంటున్నారు. టీఎస్ జెన్కో విద్యుత్ సౌదా ద్వారా అనుమతులు పొందిన పెన్నా, డెక్కన్, సాగర్, చిట్టినాడ్, శ్రీ చక్ర, కెసిపి, మై హెూమ్, నాగార్జున వంటి ట్రెండింగ్ కంపెనీలకు ప్లాంట్ నుండి యాష్ సప్లై చేయాల్సి ఉంటుంది. కానీ లోకల్ గా ఉండే కొందరు కాంట్రాక్టర్లు శ్రీ రాజరాజేశ్వరి, మంజునాథ, విజయ, పివిఆర్, చందన, సమీరా, భరత్, కృష్ణ, బాలాజీ, శ్రీ సాయి నవదీప్ వంటి కంపెనీలు చెబుతూ బ్లాక్ మార్కెట్లో సిమెంట్ బ్రిక్స్ కంపెనీలకు బాడీ బండ్లు, టిప్పర్ల ద్వారా యాష్ ను సప్లై చేస్తు టన్నుకు 180 రూపాయల వరకు దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన యాష్ ట్యాంకర్ల ద్వారానే సప్లై చేయవలసి ఉంటుంది కానీ లారీల ద్వారా బూడిదను బయటికి ఏ నిబంధనల ప్రకారం పంపుతున్నారో అధికారులకే తెలియాల్సి ఉంది. ఈ మధ్యకాలంలో సిమెంట్ కంపెనీల యజమానులు వారికి యాష్ సరిపోవడం లేదని టీఎస్ జెన్కో విద్యుత్ సౌదా డైరెక్టర్లను కలిసి వారి సమస్యను విన్నవించుకోవడం జరిగిందట దానికి వారు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే కొందరు కాంట్రాక్టర్లు అవినీతి అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని ఈ తరహాపు దందాకు తెరలైపోయినట్టు సమాచారం. ఇప్పటికైనా జెన్కో ఉన్నత అధికారులు భద్రాద్రి పవర్ ప్లాంట్ లో జరుగుతున్న బూడిద బాగోతాలపై దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు తేటతెల్లమవుతాయి.

# అబ్కారీ శాఖలో అవినీతి లీలలు.?

### సిండికేట్ నుండి నెలకు లక్షల్లో వసూలు.. బెల్ట్ షాపుల ప్రోత్సాహంలో వారిదే కీలక పాత్ర.. గోదాముల విక్రయాల విషయం వారికి తెలియదట.. కమిషన్ల విషయంలో ఎవరి పాత్ర ఎంత.!

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి
కొత్తగూడెం సిండికేట్ మద్యం వ్యాపారులతో అబ్కారి శాఖ చెందిన కొందరు అవినీతి అధికారులు లోపాయికార ఒప్పందాలు కుదుర్చుకొని సిండికేట్ దందాలో పాలుపంచు కుంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ శాఖకు ప్రతి నెల రూ. లక్షల్లో వాటాలు అందుతున్నాయని తెలుస్తోంది. కొత్తగూడెం అబ్కారి శాఖ పరిధిలో 19 వైన్స్ ఉండగా బెల్ట్ షాపులు మాత్రం సుమారుగా 200లకు పైగా ఉన్నట్టు సమాచారం. ఇంతలా బహిరంగంగా బెల్ట్ షాపులకు మధ్యాన్ని తరలిస్తుంటే అబ్కారి శాఖ అధికారులకు కనిపించకపోవడం విశేషం. గూడెంలో బెల్ట్ షాపుల నిర్వహణ చూస్తుంటే ఆ శాఖ అధికారుల ప్రోత్సాహం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. బెల్ట్ షాపులకు మధ్యాన్ని తరలించేందుకు అనువుగా ఉండేందుకు పలు ప్రాంతాల్లో స్టాక్ ను డంప్ చేసి దర్జాగా విక్రయాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. మరి ముఖ్యంగా బెల్ట్ షాపుల నిర్వహణ, విచ్చలవిడిగా స్టాక్ నిల్వ చేస్తున్న ప్రదేశాలు ఆ శాఖ అధికారులకు తెలియకపోవడం గమనార్హం. బెల్ట్ షాపుల నిర్వహణకు సిండికేట్ వ్యాపారులతో కుమ్మక్కై పరోక్షంగా అబ్కారి శాఖ సహకారం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అంటే సిండికేట్ దందా కోసం భారీగానే కమిషన్లు దండుకుంటున్నట్లు సమాచారం. అసలు గూడెంలో ఎలాంటి సిండికేట్ దందా




నిర్వహించడం లేదనే ధోరణిలో అబ్కారి అధికారులు ఉన్నట్టు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అబ్కారి శాఖ ఉన్నతాధికారులు

# మండలంలో గుడుంబా నియంత్రణ పై చర్యలు శూన్యం

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి
ఇసుక, మట్టి మాఫియా పై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులకు



ధన్యవాదాలు. మరి ప్రజల ప్రాణాలను గాలిలో కలుపుతున్న హానికర గుడుంబాపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని జిల్లాలోని గ్రామ గ్రామాల్లో చర్చలు సాగుతున్నాయి... అమోనియా, బ్యాక్టీరియా పాడితో తయారు అవుతున్న గుడుంబా సేవించి ఎందరో పేద ప్రజలు స్మశానవాటికలకు అంకితం అవుతున్నారు. పేద ప్రజల ఇళ్ళల్లో కుంపటి పెడుతు, ప్రతి రోజు గొడవలకు దిగుతున్న గుడుంబకు అలవాటు పడ్డవారు. ఒక్క బూర్గంపహడ్ మండల కేంద్రంలో ప్రతి రోజు వేల లీటర్ల గుడుంబా తయారు అయ్యి, పాల్వంచ, కొత్తగూడెంతో పాటు పలు మండలాలకు గుడుంబా సరఫరా అవుతుంది. అక్రమ ఇసుక పై ప్రత్యేక నిఘా పెట్టిన జిల్లా అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గుడుంబా పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే ఎందరో పేద ప్రజల ప్రాణాలు పోయాయి. ఎందరో ప్రజల ఒంట్లో అవయవాలు దెబ్బ తిన్నాయి, కావున పేద ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి అని ప్రజలు కోరుతున్నారు. బూర్గంపహడ్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కి కుత వేటు దూరంలో గుడుంబా తయారీ, అమ్మకాలు జరుపుతూ వారి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగిస్తూ... పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. జిల్లా ఎస్పీ ఇట్టి విషయం పై దృష్టి సారిస్తే ఈ బూర్గంపహడ్ గ్రామంలో గుడుంబా పై ఉక్కు పాధం మోపచ్చు అంటు పేద ప్రజలు కోరుతున్నారు. గత పోలీస్ అధికారి హయాంలో బూర్గంపహడ్ లో గుడుంబా తయారీ అమ్మకాలకు చెక్ పెట్టారు. ఆయన బదిలీతో మళ్ళీ విచ్చలవిడిగా గుడుంబా తయారీ, అమ్మకాలు విపరీతం అయ్యాయి. అబ్కారీ అధికారులు మొక్కుబడి దాడులు చేసి దొరికిన వారికి స్టేషన్ బెయిల్ తో సరిప్పుచ్చడం, కొందరి పైనే బైండోవర్ లు చేయకపోవడంతో ఓహెూ ఇంతేగా అంటు గుడుంబా తయారీ అమ్మక దారుల్లో ఎటువంటి చలనం లేకుండా పోయింది. బైండవర్ లు చేసిన వారు సైతం దొరకక పోవడం గమనార్హం, కావున పోలీస్ మరియు ఎక్సైంజ్ అధికారులు దృష్టి సారించి పేద ప్రజలకు ప్రాణ బిక్ష పెట్టాలి అని వారు కోరుతున్నారు..

# లక్ష్యంతో ముందుకెళ్లాలి

### ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వాలు విద్య వైద్య రంగాలకు నిధులు కేటాయించాలి. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి: పర్సా ట్రస్ట్ చైర్మన్ పట్టాభిరామారావు, ప్రిన్సిపాల్ ఎం సింహాచలం.

కారేపల్లి, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి:
విద్యార్థులు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఒక జీవిత లక్ష్యాన్ని ఎన్నుకొని మంచి ఫలితాలు సాధించాలి, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం క్రీడా సాంస్కృతిక,కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలకు సహకరించిన దాతలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలకు స్థలం దానం చేసిన నేదునూరి నరేష్ దంపతులు రమేష్ తోపాటు విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేసిన పర్సా పట్టాభి రామారావు విజయలక్ష్మి , మొరిశెట్టి శంకర్ నారాయణ సరోజినీ, సురేష్ బూబ్ మంజుల దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పట్టాభి మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యా వైద్య రంగాలకు తక్కువ నిధులు కేటాయించడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉన్నతి కోసం నిధుల కేటాయింపు అధికంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ కళాశాలకు ఈ ప్రాంతంలో మంచి పేరు ఉందని ఉత్తమ ఫలితాలు అందిస్తున్న క్రమంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. విద్యార్థులకు అందజేసిన స్టడీ మెటీరియల్ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా నడుచుకుంటే ఉన్నత స్థానం పొందవచ్చు అన్నారు విద్యార్థి దశలో అల్లరి కూడా ఒక భాగమే అని అదే క్రమంలో చదువుపై శ్రద్ధ ఉంచాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సింహాచలం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో 400 మంది పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. గత సంవత్సరం మొదటి సంవత్సరం 92 పర్సెంట్, రెండవ సంవత్సరం 82% ఫలితాలు వచ్చాయన్నారు. కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు రాణిస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారం మరువలేనిది అన్నారు, ఎల్లవేళలా తమకు అండదండగా నిలుస్తున్న దాతల స్ఫూర్తి మా




కళాశాల విద్యార్థుల ఉన్నతికి నిదర్శనం అన్నారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా స్టడీ అవర్స్ నిర్వహిస్తూ ప్రత్యేక శిక్షణ తరగతులు సమకూరుస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించారు, వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకప్ పూర్తి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి).
ఖమ్మం జిల్లాలో ఇవిఎం ల ఫస్ట్ లెవల్ చెకప్ సజావుగా జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను సందర్శించి పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫస్ట్ లెవల్ చెకప్ లో తిరస్కరణకు గురయిన ఇవిఎం ల మరమ్మత్తులకు కంపెనీకి ఎస్కార్ట్ భద్రతతో తరలించారు. తిరస్కరణకు గురయిన ఇవిఎంలు కంపెనీకి వెళ్ళువరకు మార్గమధ్యలో ఎక్కడ వాహనాలు ఆపకూడదని బాధ్యులతో కలెక్టర్ అన్నారు. అనంతరం గోడౌన్ లో ఫస్ట్ లెవల్ చెకప్ అనంతరం భద్రపరచిన ఇవిఎం, వివిప్యాట్ల గదుల తాళాలు, సీళ్ళను కలెక్టర్ పరిశీలించారు. సీసీటీవీ కెమెరాలు నిరంతరం పరిశీలించాలన్నారు. భద్రతా సిబ్బందికి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు,



టాయిలెట్, వసతుల గురించిన వివరాలు పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ హుస్సేన్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమలరావు, బిజెపి పార్టీ ప్రతినిధి జివిఎస్ఆర్పి. విద్యాసాగర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సింగు రాజయ్య, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం పి హెచ్ డబ్ల్యు ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి).
శుక్రవారం విడుదల చేసిన ఎంపీహెచ్ డబ్ల్యు ఫలితాల్లో స్థానిక మహిళా ప్రాంగణం నుండి రాష్ట్ర స్థాయిలో 2వ, మరియు 4వ ర్యాంకులు సాధించిన విద్యార్థులు బైరం రచన , సాలవాడి మనీలలను నూతన కలెక్టరేట్ లో శనివారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అభినందించారు. జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులు కూడా



మహిళా ప్రాంగణం విద్యార్థులే కైవసం చేసుకోవడాన్ని కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులు ఈ విజయాన్ని అందుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించి, మంచి విద్యా వసతులు కలుగచేసిన జిల్లా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేతను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణం విద్యార్థినులు, సిబ్బంది నాగ సరస్వతి, స్పందన, మల్లిక, హిమాబిందు, రమేష్, విజయ్ కుమార్, సుకన్య, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంతు సేవాలా మహారాజ్ జయంతి వేడుకలు

### పాల్గొన్న మండల తాహాసిల్దార్,ఎస్సై లు

బోనకల్, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:
మండల కేంద్రంలో శనివారం గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని రావినూతల బోనకల్ గిరిజన వసతి



గ్రామాలకు చెందిన గిరిజన కులస్తులు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు స్థానిక రైతు వేదిక నందు తెలంగాణా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎస్సై కడగండ్ల మధుబాబు, గిరిధావర్ గుగులోతు లక్ష్మణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం వారు చూపించిన మార్గం ఆదర్శనీయమని, సేవాలాల్ జయంతి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించడం హర్షనీయమని, బంజారాహిల్స్ లో బంజారా భవన్, ట్యాంకు బండి పై సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని, గిరిజన సమస్యల పరిష్కారానికి స్పెషల్ లోకయుక్త కోర్టును ఏర్పాటు చేయాలని, రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేయాలని, గిరిజన ఆచార వ్యవహారాలను, సాంప్రదాయాలను కట్టుబాట్లను కాపాడే విధంగా ప్రణాళికలు చేయాలని, గిరిజన ఆలయాల్లో ధూప దీప నైవేద్య సౌకర్యాన్ని పెద్ద సంఖ్యలో పెంచాలని, ఐక్యతతో గిరిజన సమాజం మరింత అభ్యున్నతి సాధించాలని గిరిజన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు భూక్య సైదా నాయక్ పంత్,బానోత్ కొండా, బీపీ నాయక్, గూగులోతు నాగేశ్వరావు, శ్రీనివాస్ రాథోడ్,బానోత్ శ్రీనివాసరావు, గూగులోతు రామకృష్ణ,విద్యార్థులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

గార్ల, ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి)
బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు అధినేత , మాజీ ముఖ్య ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి 70 వ జన్మదిన సందర్భంగా గార్ల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు కేసీఆర్ 70 వ సంవత్సర



సందర్భంగా కేకు కట్ చేసి ఘనం గా జన్మదిన వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో గార్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, గార్ల టౌన్ అధ్యక్షులు గాజుల గణేష్ గౌడ్, సీనియర్ నాయకులు కోట ఉత్తరయ్య, మందన భాస్కర్ రావు, మైనారిటీ నాయకులు షాఫీయుద్దిన్ ,బండారి వెంకట్, చంద్రశేఖర్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయ పీజీటీ హిందీ ఫలితాల్లో మొదటి ర్యాంక్ సాధించిన నిరుపేద కుటుంబానికి చెందిన గూడూరు మండలంవాసి

గూడూరు ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి ):
తెలంగాణ రాష్ట్రం గురుకుల బోర్డు విడుదల చేసిన గురుకుల ఉపాధ్యాయ పీజీటీ హిందీ ఫలితాల్లో మానుకోట జిల్లా గూడూరు మండలం తంజా తండకు చెందిన తేజావత్ బోంద్య బుజ్జిల పెద్ద కుమారుడు తేజావత్ వీరేందర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ హిందీలో రాష్ట్రస్థాయిలో మొదటి



ర్యాంకులు సాధించారు. నిరుపేద వ్యవసాయ కూలీ నిరక్షరాస్యులు కడుపులో పుట్టి మట్టిలో మాణిక్యంగా అనునిత్యం తన పట్టుదల శ్రమతో నిత్యము పుస్తకాలతో కుస్తీ పడుతూ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకులు సాధించి గురుకులంలోనే పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ గా నియామక పత్రాన్ని అందుకోవడం గొప్ప విషయం. ఈ నియామక పత్రాన్ని గురుకుల బోర్డు డిప్యూటీ సెక్రటరీ తిరుపతిరెడ్డి మరియు హైదరాబాద్ ఆర్సిఓ యాదయ్య చేతుల మీదుగా పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ఇన్ హిందీ నియామక పత్ర నందు కూడా జరిగింది. ఈ కృషి వెనుక తన కుటుంబ సభ్యుల సహకారం మరియు తన భార్య కమల యొక్క సహకారంతో ఈ లక్ష్యాన్ని చేరుకోవడం జరిగింది ఆయన చెప్పారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు


దేవరకద్ర, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)
దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో శనివారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జయంతినీ టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అడ్డాకుల మండల కేంద్రంలోని ఆర్టీసీ



బస్టాండ్ కూడలిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు, మహిళలకు, స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ గారితోనే సాధ్యమైందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని, అన్నారు. తెలంగాణ స్వాప్నికుడు, ఉద్యమ నాయకులు, స్వరాష్ట్ర సాధకుడు కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, రైతుబంధు మాజీ మండల కన్వీనర్ తిరుపతిరెడ్డి, కాటారం మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు గౌడ్, నాయకులు దాసరి శ్రీనివాసులు యాదవ్, చక్రధర్ రెడ్డి, పొన్నకల్ కృష్ణయ్య, బొడ్డు రమేష్, డానియల్, కరెంటు బాబు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):
వనపర్తి పట్టణంలోని శ్రీ మేధా హైస్కూల్‌లో విద్యార్థులు శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు.కలెక్టర్ గా దీక్షత, అడిషనల్ కలెక్టర్ గా మోహిత,డీఈఓగా శాన్వి,ఎంఈఓగా భైరవ, ప్రిన్సిపాల్‌గా ప్రణవ్ తేజ్ , కరస్పాండెంట్‌గా మోక్షిత,ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మీడియా విభాగాల మధ్య సమన్వయం సమర్థవంతమైన ప్రభుత్వ కమ్యూనికేషన్ కు దారితీస్తుంది

### కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు
### నాంపల్లి డివిజన్ లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో పాల్గొన్నసంజయ్ జాజు

హైదరాబాద్,17, ఫిబ్రవరి, 2024(ప్రజాజ్యోతి):
సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఈ రోజు నగరంలో పిఐబి, సిబిసి, డిపిడి, డిడి, ఎఐఆర్, సిబిఎఫ్సి వంటి తెలంగాణ



మీడియా విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ కమ్యూనికేషన్ విస్తృత వ్యాప్తి మరియు సమర్థవంతమైన వ్యాప్తిని సాధించడానికి అన్ని మీడియా విభాగాల సమన్వయ ప్రాముఖ్యతను గురించి వివరించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని మీడియా విభాగాలను ఆదేశించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీ సంజయ్ జాజు తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయంలోని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన కార్యాలయాలని, దూరదర్శన్ ని సందర్శించారు. శ్రీ సంజయ్ జాజు బజార్ ఘాట్ నాంపల్లి డివిజన్ గోకుల్ నగర్ లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర (అర్బన్)-2వ దశ లో పాల్గొన్నారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన




సమాచారాన్ని ప్రదర్శిస్తూ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ఐఈసీ మెటీరియల్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కేంద్ర ప్రభుత్వ స్టాళ్లను సందర్శించిన కార్యదర్శి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణలో రెండో దశ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కొనసాగుతోంది. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రధాన ఉద్దేశ్యం పౌరులకు విస్తృతమైన సంక్షేమ పథకాల గురించి అవగాహన, సాధికారత కల్పించడం. ప్రజలు గణనీయమైన ఆసక్తి తో, చురుకైన భాగస్వామ్యం తో ఈ కార్యక్రమం లో పాల్గొంటున్నారు, సామాజిక సంక్షేమం, సమ్మిళితతను ప్రోత్సహించే విధంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కొనసాగుతోంది.

## విద్యార్థులు అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలి: డి ఆర్ డి ఓ రాధిక

గూడూరు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):
పదవ తరగతి విద్యార్థులు ఉన్నతమైనటువంటి భవిష్యత్తును



పొందుకోవాలంటే పేదరికంలో పుట్టి ఉన్నత స్థాయిలో ఎదిగిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని డి ఆర్ డి ఓ రాధిక పిలుపునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు మండల నోడల్ అధికారి చీర బిక్షపతి అధ్యక్షతన ఎస్ఎస్సి విద్యార్థులకు మార్చిలో జరిగే పరీక్షల పట్ల ఉత్తీర్ణత సాధించాలంటే చేయాల్సిన పనులను విషయంలో అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సుకు సైకాలజిస్ట్ ఆజాద్ చంద్రశేఖర్ ఎమ్ ఎమ్ ఓ మహబూబాబాద్ పాల్గొనగా ఈ కార్యక్రమానికి జడ్.పి.హెచ్.ఎస్ బాలురు గూడూరు హెచ్ఎస్సీ బాలురు గూడూరు కేజీ పి గూడూరు పాఠశాలకు చెందిన 106 మంది విద్యార్థి విద్యార్థులకు ఈ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఆర్డిఓ రాధిక మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయాలని ఆటములతో పాటు సరైన ప్రణాళికను సిద్ధం చేసుకుని పరీక్షలకు సంబంధం కావాలని అన్నారు మంచి నిద్ర మంచి పోషకాలతో కూడిన ఆహారం తో పాటు 45 నిమిషాల అధ్యయనం అనంతరం విశ్రాంతి తీసుకోవాలని అన్నారు విద్యార్థులు మొబైల్ ఫోన్స్ దూరంగా ఉంచి ఉన్నతమైన స్థితిలో నేను ఉంటానని లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు మంచిగా చదివి పేదరికంలో జన్మించిన అబ్దుల్ కలాంను ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకొని జీవించాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరిశంకర్ మహబూబాబాద్ కు చెందిన సునీత నిర్మల రజిత దేవేందర్ సదా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి సాధువు శ్రీ ఉమేష్ నాత్ మహారాజ్ రాజ్యసభకు ఎంపిక పట్ల హర్షం

### వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్.దేవన్న నాయుడు

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి):
మధ్యప్రదేశ్ ఉజ్జయిని జిల్లా సాధువు పూజ్య బాలయోగి ఉమేష్ నాథ్ జీ మహారాజ్ మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎంపిక కావడం పట్ల మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా వాల్మీకి కన్వీనర్ మండ్ల దేవన్ననాయుడు హర్షం వ్యక్తం చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశం మొత్తం వాల్మీకులు ఆనందించే రోజు అని, వాల్మీకి జాతికి ఒకే ఒక్కరు ఉజ్జయిని పీఠాధిపతికి రాజ్యసభకు పంపించడానికి నిర్ణయం తీసుకున్నందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, జెపి నడ్డ, అమిత్ షాకు వాల్మీకి సమాజం మొత్తం ధన్యవాదాలు తెలుపుతుందని దేవన్న నాయుడు అన్నారు.దేశంలో జంతువులను వేటను ప్రధాన వృత్తిగా కలిగి ఉన్న ఆటవీకుల్లో బోయ జాతి ఒకటని, వాల్మీకి బోయల ప్రాచీన అడవి తెగలు వారు బతుకుదెరువు కొరకు గతంలో బ్రిటిష్ ప్రభుత్వం బోయలను సమాజం నుంచి దూరం చేసినారని, తిరిగి బోయలను ఎస్టీలుగా పునర్దించాలని ఆయన డిమాండ్ చేశారు.బోయల ఎస్టీ రిజర్వేషన్ బిల్లు గత బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మాలి వర్గాన్ని కూడా ఎస్టీలో జాబితాలో చేరుస్తామని..అసెంబ్లీలో బోయలను మోసపూరిత తీర్మానం చేశారని, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పంపించారని ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వాల్మీకి బోయలను పార్లమెంటులో చర్చించి బిల్లు ఆమోదించే విధంగా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.



ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బుసిరెడ్డి స్వామి, వాల్మీకి పట్టణ నాయకులు నల్లపోతుల రవి నాయుడు,ఎద్దుల రవి నాయుడు,వంశీ నాయుడు ,వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):
జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని



ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటి వరకు తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుట,ఓటరు అవగాహన, పోలింగ్ స్టేషన్ ల పేర్ల మార్పు వంటి అంశాల పై తీసుకున్న చర్యలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.తుది ఓటరు జాబిత వచ్చినప్పటికీని డబుల్ ఓటర్, మరణించిన వారి పేర్లు తొలగించటం వంటి వాటిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.పొలిటికల్ పార్టీల ప్రతినిధుల దృష్టిలో ఇంకా ఏమైనా అంశాలు లేదా ఫిర్యాదులు ఉంటే చెప్పాలని కలెక్టర్ సూచించారు.ఓటరు జాబితా రూపకల్పన,పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాల్లో ఎలాంటి సందేహాలు,ఫిర్యాదులు లేవని రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఓటరు జాబితా మున్సిపాలిటీ, మండలాల వారీగా వేరు చేసి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.ఇందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదులిచ్చారు.

**రిపేరులో ఉన్న ఈవియంలను ఈసిఐ.యల్ కు తరలింపు**

కలెక్టరేట్ శిక్షణ ఈవియం గోదాం నుండి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిపేరులో ఉన్న 28 బ్యాలెట్ యూనిట్లు,1 కంట్రోల్ యూనిట్,12 వివి ప్యాట్ లను ప్రత్యేక వాహనంలో పోలీస్ భద్రత మధ్య హైదరాబాద్ లోని ఈసిఐఎల్ కంపెనీకి పంపించారు.ఇటీవల జరిగిన మొదటి స్థాయి ఈవియం ల పరిశీలనలో వీటికి మరమ్మతు అవసరం ఉన్నట్లు గమనించారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆర్ డి ఓ పద్మావతి రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఆర్.ఎస్.సయ్యద్ జమీల్ ,ఎం.ఐఎం నుండి రహీమ్,టి.డి.పి నుండి శంకర్,బి.జే.పి నుండి ప్రవీణ్,కాంగ్రెస్ నుండి వేనాచారి,బి.ఎస్.పి నుండి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పడమటి అంజన్నకు ఎమ్మెల్యే కుటుంబీకులు లక్ష పుష్పార్చన

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ కొలువైన అతి పురాతనమైన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారికి బీస్మాష్టమిని పురస్కరించుకొని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి సతీమణి వాకిటి లలితతో పాటు తమ్ముడి భార్య మున్సిపల్ కౌన్సిలర్ రాధిక వివిధ రకాల పూలతో ఆలయ అర్చకులు వేద పండితులచే స్వామికి లక్ష పుష్పార్చన నిర్వహించారు. తమ ఇంటి దైవమైన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారిని ఇంట్లో జరిగే శుభకార్యాలకు ఆంజనేయస్వామికి ప్రతేక పూజలు నిర్వహిస్తామని, ఆ పడమటి అంజన్న ఆశీస్సులతో తమ భర్త శ్రీహరి మఖ్తల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారని అదే ఆశీర్వాదం నియోజకవర్గ అభివృద్ధికి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈరోజు ప్రత్యేక పూజలు చేయించామన్నారు. అనంతరం శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులను టేకు రథం పై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు రథాన్ని లాగారు. పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు స్వామివారికి నిర్వహించిన పుష్పాలను భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వంశపారంపర్య ధర్మకర్త ప్రాణేశ చారి, ఆలయ అర్చకులు అరవింద చారి,ఉడిపి పీఠం ధర్మ ప్రచారక్ విద్వాంసులు రాఘవేంద్రాచార్యులు, యోగేష్ చారి,డివి చారి,వంశీ చారి పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి వాకిటి లలిత తో పాటు మున్సిపల్ కౌన్సిలర్ రాధిక,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బి.రవికుమార్, బోయ వెంకటేష్ లను శాలువాలతో



సన్మానించి పడమటి ఆంజనేయ స్వామి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉంటేనే లే-అవుట్లు ఆమోదం

### ప్రజలు డి.టి.సి.పి ఆమోదిత లేఅవుట్ ప్లాట్లనే కొనాలి – జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి ,ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి):
ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లేఅవుట్ లు ఆమోదం పొందుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి లే-అవుట్ కమిటీ సమావేశం జరిగింది. టీఎస్బిపీఏఎస్ఎస్ ద్వారా మొత్తం 11 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. 11 లో కేవలం రెండు మాత్రమే అన్ని నిబంధనలకు లోబడి ఉన్నందున ఆమోదించి మిగిలిన (9) లే అవుట్లు నిబంధనల



అనుసారం లేవని కమిటీ ద్వారా తిరస్కరణకు గురి అయ్యాయి.రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్తు,రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లేఅవుట్లో ఉన్నాయో పరిశీలించారు.నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరి,మొక్కలు,ఎవెన్యు ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, డ్రైన్ , సెప్టిక్ ట్యాంక్ ,మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేవో పరిశీలించి రెండింటికీ మాత్రమే కమిటీ ఆమోదం పొందినవి.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ప్రజలు డి.టి.సి.పి ద్వారా ఆమోదం పొందిన లే అవుట్లలోనే ప్లాట్లు కొనాలని,అక్రమ లే అవుట్ లు కచ్చా లే అవుట్ లలో ప్లాట్లు కొని సమస్యలు కొనితెచ్చుకోవద్దని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్,ఈఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్,విద్యుత్ శాఖ నుండి నరేంద్ర కుమార్,రోడ్లు భవనాలు శాఖ నుండి దేశ్యా,మున్సిపల్ కమిషనర్ విజయ్ భాస్కర్,తహాశీల్దార్లు యాదగిరి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు డిఎస్పీ. ఆనంద్ రెడ్డి మంచి సేవలు అందించారు

### వీడ్కోలు సమావేశంలో ఎస్పీ. రక్షిత మూర్తి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):
జిల్లాకు డిఎస్పీ.ఆనంద్ రెడ్డి మంచి సేవలు అందించారని ఎస్పీ.రక్షిత మూర్తి కొనియాడారు. వనపర్తి డిఎస్పీగా విధులు నిర్వహించి బదిలీ అయిన ఆనంద్ రెడ్డికి పోలీస్ శాఖ తరుపున శుక్రవారము రాత్రి ఎస్ఎల్వీ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.రక్షిత కె మూర్తి మాట్లాడుతూ జిల్లాలో డిఎస్పీగా విధులు నిర్వహించిన ఆనంద్ రెడ్డి ఎన్నో పోలీస్ సమస్యలను తన అనుభవంతో





పరిష్కరించారని,ఇటీవలి జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నోడల్ అధికారిగా తన బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు.మదనాపురం పోలీస్ స్టేషన్లో ఒక కేసులో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఉండి చాలా చక్కగా ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునికి 20 సంవత్సరాలు శిక్ష పడేలా చేశారని తెలిపారు.అనంతరం డీఎస్పీ.ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సేవలు అందించటం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.వనపర్తి డిఎస్పీగా సమర్థవంతంగా పనిచేసేందుకు తోటి పోలీసులు, ప్రజలు,పాత్రికేయులు ఇచ్చిన సహకారం మరువలేనని,కష్టకాలంలో విధులు నిర్వహించవలసి వచ్చిన అన్నిటిని అధిగమించి పనిచేయగలిగానని చెప్పారు. ఆయన బదిలీ అయిన సందర్భంగా ఎస్పీ.రక్షిత మూర్తి,జిల్లా అడిషనల్ ఎస్పీ.రామదాసు తేజావత్, జిల్లాలోని సిఐలు ఎస్సైలు సిబ్బంది ఆనంద్ రెడ్డిని సన్మానించారు. మరోవైపు వనపర్తి నూతన డిఎస్పీగా వెంకటేశ్వరరావుకు జిల్లా పోలీసులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్.మధుసూదన్,వనపర్తి సిఐ.నాగభూషణం, కొత్తకోట సీఐ.రత్నం, ఆత్మకూరు సిఐ.శివకుమార్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు.శ్రీనివాస్, మరియు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967